
5759

ప్రబుద్ధాంధ్ర

చిత్రమాసపత్రిక



సంపాదకుడు

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

వావిళ్ల. రామస్వామిశాస్త్రు

292, ఎస్ప్లనేడ్ అండ్ సన్స్ చెన్నపురి

ఆంధ్రవచన భారతము

ఆదిసభాపర్వములు సంపుటము ప్రతి 1-కి రూ.	2	8	కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు ప్రతి 1-కి రూ.		
అరణ్యపర్వము ,,	2	8	శాంతిపర్వము		
విరాటోద్యోగపర్వములు ,,	2	8	అనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల,		
భీష్మద్రోణపర్వములు ,,	1	0	మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు		

పూర్తిసెట్టు నకు కేసువారికొన్న వారికి రూ. 20-0-0

అరువది సంవత్సరముల దృగ్గణితపంచాంగము

మదరాసు గవర్నమెంటు నక్షత్రశాలను స్థాపించిన మా జ్యోతిషసిద్ధాంతి శ్రీమాన్ పి. రఘునాథాచారి కుమారులు శ్రీ పి. రామస్వామయ్యగారిచే గుణించబడిన ప్రభవ మొదలు అక్షయ వరకుగల అరువదిసంవత్సరముల పంచాంగములను ఒక్క సంపుటముగా సంగ్రహించి గ్రంథరూపమున ప్రకటించినారము.

ఇండియన్ పీనల్ కోడ్ :— ఇది ఇండియా దేశపు శిక్షాస్మృతి 1860-వ సంవత్సరపు 45-వ ఆక్టు.

గ్రామమునసపు మణియగారు స్పెషల్ టెస్టుపరీక్షా ప్రశ్నోత్తరములు :—

1, 2 భాగములు చేరియున్నది. 1

గ్రామోద్యోగస్థుల మాన్యుయల్ :— అనగా మునసబు, మణియగారు, కరణముల మాన్యుయల్. 2

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ :— 1898-వ సంవత్సరపు నెం 5 రు ఆక్టు. 5

మదరాసు హిందూమత ధర్మాదాయముల ఆక్టు :— ఈయది హిందూమతసంబంధములు ధర్మాదాయములు చక్కగా పాలింపబడవలయుననెడి యుద్దేశముతో మదరాసు శాసనసభ వారిచే 1927-వ సంవత్సరము 2-వ నెంబరు ఆక్టుగా శాసింపబడినది. 2

గమనిక:— [illegible]


వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

292, ఎస్ప్లనేడ్ చెన్నపురి

బ్రాంచీలు :— రాజమహేంద్రి, బెజవాడ, విశాఖపట్టణము

వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతము



జీవామృతము బలహీనతవలన జనించు దుర్బలతలను ఆటంకపరచి, దేహమునకు సంపూర్ణ ఆరోగ్యమును, రక్తవృద్ధి, నరములకు పటుత్వము, కండపుష్టిని, భీమబలమును, తేజస్సును, జ్ఞాపకశక్తిని వృద్ధిపరచును.

జీవామృతము

ఆరోగ్యమును [illegible]

బాలభాస్కర

బిడ్డల

లివర్ & స్ప్లీన్



వ్యాధులకును, ఇతర ఉదరసంబంధమైన వ్యాధులకు సిద్ధౌషధము.

వ్యాధుల వివరములు తెలిపిన మంచి సలహా ఇయ్యబడును.

క్యాటలాగు కోరువారికి ఉచితము.

ఆయుర్వేదాశ్రమము

పోస్టుబాక్సు 287, మదరాసు.

బెజవాడ సరస్వతీ బుక్ డిపోవారి స్వంత ప్రచురణములు

ఆంధ్రదేశమందు ప్రదర్శింపబడు నాటకరత్నములు

	రు.	అ.
సతీ సక్కుబాయి పా॥ రా॥	0	12
శ్రీకృష్ణతులాభారము ము॥ సు॥	1	0
సత్యహరిశ్చంద్రీయము బ॥ ల॥	1	0
బుద్ధిమతీ విలాసము డిట్టో	1	0
రంగూన్ రౌడీ పా॥ రా॥	1	0
[illegible]కోట డిట్టో	1	0
సతీ అనసూయ డిట్టో	1	4
[illegible] డిట్టో	1	0
మహాభక్తవిజయము డిట్టో	1	0
[illegible] ము॥ అ॥	1	0
సావిత్రి [illegible] స॥	1	0
చింతామణి కా॥ నా॥	1	0
మధుసేన డిట్టో	1	0
[illegible] అనసూయ పా॥ అ॥	1	0
రాధాకృష్ణ పా॥ ల॥	0	12
పాదుకాపట్టాభిషేకము పా॥ ల॥	1	4
[illegible]జయపాలము ఉ॥ న॥	0	12
కృష్ణలీల బళ్లారి కే॥ సు॥	1	4
రామదాసు డి॥ గో॥	1	0
రసపుత్రవిజయం [illegible] య॥	1	0
రాణాప్రతాపసింగు డిట్టో	1	0
చంద్రగుప్త [illegible]	1	0
[illegible]	1	4
రాణాప్రతాప[illegible] డిట్టో	1	0
రాధాకృష్ణ సా[illegible] వ॥ కే॥	0	12
తులాభారం [illegible] డిట్టో	0	12
చండీనాటకం ము॥ సో॥	1	0

ఆదిభట్ల నారాయణదాసుగారి హరికథలు

	రు.	అ.
జానకీ శపథము	1	0
రుక్మిణీకల్యాణము	0	12
మార్కండేయ చరిత్రము	0	12
హరిశ్చంద్రోపాఖ్యానము	0	12
అంబరీష చరిత్రము	0	8
ప్రహ్లాద చరిత్రము	0	8
గజేంద్రమోక్షము	0	8
భీష్మచరిత్రము	0	8
పైన వుదహరించిన 8 పుస్తకములు కలిసిన క్యాలికో [illegible]	5	8

పి. బాలాజీదాసుగారిచే రచియింపబడిన హరికథలు

	రు.	అ.
గయోపాఖ్యానం	0	8
జయప్రదాదేవి చరిత్ర	0	8
నలచరిత్రము	0	8
రుక్మాంగద చరిత్రము	0	8
[illegible] విజయము	0	8
శశిరేఖాపరిణయము	0	8
సంగ్రహరామాయణము	1	0
దయాకర విజయము	0	8
[illegible] విజయము	0	8
సీతాకల్యాణము	0	8
[illegible]	0	6
కుచేలోపాఖ్యానం	0	6
పురందరదాసు చరిత్ర	0	6
హరికథేతిహాసము [illegible] 1 [illegible]	0	6
డిట్టో రెండవభాగము	0	6

మా వద్ద అనేకరకములు కలవు. కోరినవారికి నూతన కేటలాగు ఉచితముగా పంపబడును.

వలయువారు:— వరికూరి సుబ్బారావు, ప్రొప్రయిటరు, సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.

వసంతకుసుమాకరము

మధుమేహము, అతిమూత్రము, రాచకురుపులు, శుక్రక్షయము, శుక్రనష్టము, బలహీనత, చిరకాలపు తెల్లకుసుమ, సుఖవ్యాధులు జీర్ణించుటచే కలుగు సకలమూత్రనాళవ్యాధులకు ప్రసిద్ధికెక్కిన రాజౌషధము. తులము రు 20–0–0.

సిద్ధమకరధ్వజము

ఇందు బంగారు కలదు. [illegible]

జగత్ప్రసిద్ధమగు [illegible], [illegible], నపుంసకత్వము, క్షయ, శ్వాసకాసలు, నరములు బలహీనత, [illegible] రోగములు, మొదలగువానికి [illegible].

తులము 24–0–0. 60 మాత్రలు రు 10–0–0

ఏకోత్తరవృద్ధి మహాలక్ష్మీ విలాసరసము

చ్యవనప్రాశము

క్షయరోగులకు [illegible] చిరకాలము క్షయావ్యాధిచే [illegible] ఆరోగ్యమును కలిగించును. క్షయ [illegible] శ్వాసకాసలు [illegible] బలహీనత, శరీరకృశత్వము, [illegible] బాధించు మొండిదగ్గు [illegible] శుక్రమును వృద్ధిచేయును.

రెండు [illegible] సేవించవలెను.

సీసాకు రు 13–12–0.

స్వర్ణక్రవ్యాదరసము

చిరకాలాజీర్ణములకు మంచిది. కడుపు [illegible], శూల గుల్మము, యకృత్ ప్లీహ వృద్ధులు మొదలగునవి జయించును. [illegible] తులం రు 4–0–0.

చిరునామా:—వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము,

హెడ్డాఫీసు:—చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా

బ్రాంచీలు:—1. కాకినాడ, 2. రాజమహేంద్రి, 3. పెద్దాపురం, 4. అనకాపల్లి, 5. విశాఖపట్టణం, 6. ఏలూరు, 7. అమలాపురం, 8. తుని, 9. రామచంద్రపురం.

ఏలూరు బ్రాంచిలో చికిత్సకులు

వైద్యవిద్వాన్ కూచిభొట్ల వెంకటేశ్వర్లుగారు.

అభ్రకభస్మము

శ్వాసకాసలు, క్షయ, గుండెజబ్బు, శుక్రదోషములను నిర్మూలించును. తులం 4 0 0

ఖడ్గలోహభస్మము

శోథ, పాండు, కామిల, శూల వీనిని పోగొట్టును. మంచి రక్తము కలిగించును. తులం 4 0 0

క్రమవృద్ధి మహాలక్ష్మీవిలాసరసము

[illegible] శుక్ర [illegible], [illegible], క్షయ, పాండు, కామిల తగ్గించును. తు 8 0 0

[illegible]

శోథ, శ్వాస, కాస, క్షయ, పాండు, కామిల [illegible]. తు 4 0 0

[illegible]

[illegible] తు 20 0 0

[illegible]

[illegible] తు 5 0 0

[illegible]

[illegible], శుక్ర మేహము [illegible] తు 10 0 0

[illegible]

[illegible] శుక్రము [illegible] తు 40 0 0

[illegible]

[illegible], శ్వాసకాసలు, [illegible]. 6 0 0

[illegible]

[illegible] తు 4 0 0

[illegible]

[illegible] తు 10 0 0


[illegible]

[illegible] 4 0 0

[illegible], [illegible] నారాయణమూర్తిగారు,

శ్రీకృష్ణాయుర్వేదాశ్రమం

[illegible], పశ్చిమగోదావరిజిల్లా



సంపుటము ౨ రాజమహేంద్రవరము ౧౫ జనవరి ౧౯౩౬. ౧ వ సంచిక

నిగళబంధనం

సుబ్రహ్మణ్యశాస్త్రి—సంపాదకుడు

మొదటిరంగం

మహామంత్రి తిమ్మరుసయ్యంగారి యిల్లు. లోపలి వసారాలో, తిమ్మరుసు, కుర్చీమీద కూచుని వుంటాడు. అతని భార్య, లక్ష్మమ్మ, కొంచెం పక్కగా నుంచుని వుంటుంది.

తిమ్మరుసు—ఇంకేం లాభం లక్ష్మీ? అంతా అయిపోయింది. అదొక స్వప్నం. అదొక కట్టుకథ అనుకో.

లక్ష్మమ్మ—మీకేం, చెబుతారు. మనస్సులో నాటుకోడమే వస్తే ఆడది యిక మరిచిపోలేదు. కృష్ణ ఎదురుపడితే మీ కెలా వుండేదో కాని ప్రాజ్ఞత వచ్చిన కొడుకుని చూస్తే యెలా వుంటుందో అలా వుండేది నాకు. అతను, మొదటికి—దగ్గిరికి వచ్చి "అమ్మగారూ" అనేటప్పటికి నాకు వొళ్లు గరిపొడిచేసేది. "ఇతగాణ్ణి నాకడుపున యెందుకు పుట్టించాడు కాడూ?" అని ఈశ్వరుడిమీద నాకు కోపంగా వుండేది.

తిమ్మరుసు—సందేహమా? నాకు గూడా కుడిభుజం పడిపోయింది.

లక్ష్మమ్మ—మీచేతిని మీరే నరుక్కున్నారు. తెలుసునా?

తిమ్మరుసు—కొంతవర కలాగే. ఏం చెయ్యగలనూ? రాజాజ్ఞ అలా వుంది. ఈశ్వరాజ్ఞ నేనా జవదాట వచ్చు గాని రాజాజ్ఞ నతిక్రమించడమే? రాజసేవ నిజంగా పాములతో చెలగాటమూ, కత్తులమీద సామూనూ. ఏమాత్రం హెచ్చూ, తక్కువా వచ్చినా బుర్ర లెగిరిపోతాయి.

లక్ష్మమ్మ—లోక్యాని కిదో కవచం దొరికింది. అయినా, మహారాజు కృష్ణుణ్ణి కడతేర్చ మనడంలో— (అర్థోక్తి)

తిమ్మరుసు—కడతేర్చ మని కాదు రాజాజ్ఞ. కళ్ళు పీకించ మనీ.

లక్ష్మమ్మ—కృష్ణుడు జీవచ్ఛవం అయిపోవా లనీ. కదుటండీ?......అయితే: రాజాజ్ఞకంటె యెక్కువ పనే చేశారు మీరు. అవునా?

తిమ్మరుసు—అది కృష్ణుని కోరిక.

లక్ష్మమ్మ—పోనీ, ఆవివరా లేనా చెబుతారా?

తిమ్మరుసు—చెప్పడాని కేం వుందీ? రాజాజ్ఞ అనేటప్పటికి గుడ్లు పీకేశాడు తలారి. తరవాత, ఆ బాధ సహించలేకా, యిక బతికివుంటే మాత్రం లాభం యేమిటనీ, బతికివున్నంతకాలమూ తల్లి నేడ్పించడం మంచిది కాదనీ (అర్థోక్తి)

లక్ష్మమ్మ—ఇది సంతోషపెట్టడం కాబోలు.

తిమ్మరుసు—[illegible] విధంగా అలాగే చెప్పవచ్చు. కుంతి అయినా [illegible]డ్డి అయినా కొడుకు—అందులోనూ [illegible]తికివుండడం తల్లికి సంబరమే; కాని యిది సామాన్యసంసారుల సంగతి.

లక్ష్మమ్మ—నాగమ్మగారి బతుకు అంతకంటే అధ్వాన్నం చేశారు మీరు.

తిమ్మరుసు—ఎంత చెట్టుకి అంతగాలి కదూ? నేల మీద వున్న వాడు పడితే దెబ్బ తగలదు, [illegible] దూ. కొండమీద వున్న వాడు పడ్డా డంటే మాత్రం తుక్కు తుక్కయిపోతాడు.

లక్ష్మమ్మ—నాకీ ధర్మసూత్రాలకు లోటేమిటి లెండి. తరవాత ఏం జరిగిందో చెప్పండి.

తిమ్మరుసు—[illegible]. కాని నువ్వు వినడం మాత్రం [illegible] కాదు.

లక్ష్మమ్మ—ఎందుకని?

తిమ్మరుసు—[illegible].

లక్ష్మమ్మ—[illegible]. నా గుండె వజ్రమే అయిపోయింది. [illegible] చెప్పండి.

తిమ్మరుసు—అప్పుడు వున్నాడు. "[illegible]" కదూ? [illegible] "[illegible] అయితే [illegible]." [illegible]" అన్నాడు కృష్ణుడు.

లక్ష్మమ్మ—[illegible], [illegible] మాత్రం, [illegible] చేశారు. కాదు [illegible]?

తిమ్మరుసు—[illegible]?

లక్ష్మమ్మ—[illegible] చెప్పండి. [illegible]—(తిమ్మరుసు [illegible]) [illegible]—([illegible])

తిమ్మరుసు—"[illegible], [illegible]—" కదూ? స్వయంగానే అని చెప్పవచ్చు.

లక్ష్మమ్మ—గుండెలు కొట్టుకు[illegible]న్నాయి. శరీరం జలదరిస్తోంది......అయితే: రాజాజ్ఞ నిర్వహించడానికి వెళ్లడానికి ముందు మీ రోమారు యింటికి రావలసింది.

తిమ్మరుసు—ఎందుకూ?

లక్ష్మమ్మ—కృష్ణుడు నాగమ్మగారి కొడుకు కాదు, నాకొడుకు.

తిమ్మరుసు—అయితే?

లక్ష్మమ్మ—కత్తె డయితే ముందు నన్ను నరికివేసి, కృష్ణుణ్ణి తరవాత కడ తేరిస్తే మీ కింకా కీర్తి కదూ?

తిమ్మరుసు—(కిందికి చూస్తూ వూరుకుంటాడు)

లక్ష్మమ్మ—నిర్దోషుణ్ణీ, అమాయికుణ్ణీ సంహారించడంలో మీరు చాలా రాజభక్తి కనపరిచారండీ" (అతి [illegible]ష్టంమీద దుఃఖం సమాళించుకుంటుంది)

తిమ్మరుసు—లక్ష్మీ!

లక్ష్మమ్మ—(పలకదు.)

తిమ్మరుసు—లక్ష్మ!

లక్ష్మమ్మ—[illegible] వుంటా [illegible]?

తిమ్మరుసు—[illegible] ఏమీ లేదు; కాని, [illegible]. [illegible] [illegible] లేనిదే [illegible] [illegible].

లక్ష్మమ్మ—([illegible]) [illegible] "దేవు[illegible]" అని [illegible]......[illegible]ఖనా [illegible] యిప్పు[illegible]?......కృష్ణ[illegible] మీ లో [illegible]. [illegible] నాగమ్మగారి కింకేమీ లేదు. [illegible]. అంతా [illegible]. విజయ[illegible]లో [illegible] లేదు. దేవుడి కళ్లతని మీదే [illegible].

తిమ్మరుసు—కృష్ణుడు సర్వలక్షణసంపన్నుడే కాక [illegible] [illegible] పుట్టివుండడకే పోవును.

లక్ష్మమ్మ—పుట్టినా [illegible] దుఃఖమే లేకపోవును... ......(స్పృహ [illegible] పడిచి) విడుస్తూ విడుస్తూ వున్న తామర మొగ్గని చిదిమేశా రండీ మీరు.

తిమ్మరుసు—చెప్పాను కాదూ? మనుష్యు డేం చెయ్యగలడూ? అయినా, కృష్ణు డీక్షుద్రమానవలోకంలో వుండతగ్గవాడు కాడు.

లక్ష్మమ్మ—అలాంటి వాళ్లుంటే మానవలోకానికి క్షుద్రత్వమే లేకుండా పోతుంది......కానివ్వండి......

అధర్మం జయించింది......అయితే, యిదే స్థిర మయి పోతుందా ?

తిమ్మరుసు—అలా అయితే, అసలు, స్థిరమైన పదార్థం యేం వుంది లక్ష్మీ ?

లక్ష్మమ్మ—చివరికి వేదాంతం......అవును. కృత కృత్యులైనవా రెన్నైనా శ్రీరంగనీతులు చెబుతారు.

(అప్పుడే [illegible] దూసుకొని నీలమ్మ [illegible] వస్తుంది. తిమ్మరుసు వులిక్కిపడి చూస్తాడు. నీలమ్మ [illegible] గా చూసి తిమ్మరుసును [illegible]. లక్ష్మమ్మ [illegible] నీలమ్మ చెయ్యి [illegible])

తిమ్మరుసు—([illegible]) నీలు. ([illegible] చూస్తూ) నువ్వా ? [illegible]. (పరిస్థితి చూచి) [illegible] లక్ష్మీ !

నీలమ్మ—([illegible]) [illegible] తో కూలబడి) [illegible] ! [illegible] చూస్తే [illegible] ?

లక్ష్మమ్మ—(నీలమ్మ చెయ్యి పట్టుకొని, నీలమ్మ కేసి, తిమ్మరుసు కేసి చూస్తూ వుంటుంది)

తిమ్మరుసు—(నీలమ్మ కేసి [illegible] చూస్తాడు)

నీలమ్మ—నా [illegible]—నా [illegible]—[illegible] నిన్నేం చేశారు ? ఎవ్వరిని మాత్రం [illegible] చేశారు ? దేవాలయంలోనుంచి [illegible] పోయారుట. [illegible] మాకింటికి వస్తే నీకాళ్ళు మునిగిపోయినా ?......[illegible] ! ఈ పాపం నన్ను [illegible] ?

లక్ష్మమ్మ—ఎవ రండీ యీ అమ్మాయిగారు ?

తిమ్మరుసు—[illegible] రాయడుగారి కుమార్తె. [illegible] గారికి మేనకోడలు [illegible]. తతిమ్మా [illegible] దా ? (నీలమ్మతో) నీలా ! లే. కూచున్నావేం? [illegible] జారు పుచ్చుకో. నా పని నేను చేశాను. నీ పని నువ్వు చేసుకో.

నీలమ్మ—(లేచి, పులుకుపులుకూ చూస్తూ) నన్ను పోడిచేసి, నీయిల్లాలిని నాలాగే చెయ్యడమే నా పని. క్షణం దాటిపోయింది. సమయం నీకివిడ దగ్గిరే వుండి పోయింది.

తిమ్మరుసు—ఉంటే యేమిా ? ఈ మాటు అడ్డుకోదులే.

లక్ష్మమ్మ—ఎంత పని చేశా రండీ మీారూ ?

నీలమ్మ—(లక్ష్మమ్మని చూసి, తిమ్మరుసు కేసి తీవ్రంగా చూస్తూ) కళ్ళు మూసుకుపోయి వున్నావు. మంచీ చెడ్డా యేమేనా తెలిస్తేనా ? బ్రాహ్మణుడు. ఛండాలుడు. రాక్షసుడు. (లక్ష్మమ్మ కేసి తిరిగి) నీ ఉపకారం చెయ్యక తప్పదు. [illegible], రాజు చావడంవల్లా, [illegible] చెప్పే [illegible] తో పోవడంవల్లా నీ మొగుడికి స్వాతంత్ర్యం వచ్చిం [illegible] కాదూ నువ్వు ?......ఎంత [illegible] ?........[illegible]. ఆడ దాని [illegible] ఆడదానికి తెలి[illegible] ?...... [illegible] ? ([illegible] కేసి [illegible]) [illegible] ! [illegible]. ([illegible], [illegible], వెళ్ళిపోతుంది)

[illegible]

[illegible] ?

తిమ్మరుసు—[illegible] ! [illegible] వెళ్ళిపో [illegible].

లక్ష్మమ్మ—[illegible] ?

తిమ్మరుసు—[illegible]. ([illegible]) [illegible]. [illegible]

[illegible]

[illegible].

లక్ష్మమ్మ—[illegible] ?

తిమ్మరుసు—చూస్తూ [illegible].

గోవిందరాజు—(ప్రవేశించి) [illegible] ?

తిమ్మరుసు—[illegible] తీసుకురా.

గోవిందరాజు—[illegible] చాలా ?

తిమ్మరుసు—చంద్రహాసమే తీసుకురా.

గోవిందరాజు—సరే. (వెళ్ళిపోతాడు)

లక్ష్మమ్మ—ఇప్పుడేనా మీరు శాంతికోసం చూడరన్న మాట.

తిమ్మరుసు—శాంతా ?......ఇక చావుకే శాంతి. నిప్పురాజుకి శాంతి యేమిటి ? అగ్నిహోత్రం వూరంతా పాకివుంటుం దప్పుడే. ఉరకలు వేస్తూవుంటుంది. జగన్నాథరథం కదిలింది. ఇక నిలవదు. లయం కావాలి. జనక్షయం కావాలి. రక్తంప్రవహించాలి. ఇక పాలోపాలి అయిపోతుంది. ఆడవాళ్లూ మొగవాళ్లూ కూడా కలవటమే. మారణం యెన్నివిధాల జరగడాని కవకాశం వుంటుందో అన్ని ప్రయత్నాలూ జరుగుతాయి. లక్ష్మీ ! బోధపడిందా ? సుడిగాలి వీస్తుంది. మూలనున్నవాళ్లు కూడా ముందుకు వస్తారు. తుపాను సివేస్తుక కూడా మొగ్గివుంది.

లక్ష్మమ్మ—ఎరుగుదును.

తిమ్మరుసు—ఈ కల్లోలం అణిగిపోయేదాకా నాకు తెరిపివుండదు. నువ్వెక్కడో, నేనెక్కడో ? తెలిసిందా ?

లక్ష్మమ్మ—కానివ్వండి.

తిమ్మరుసు—జాగ్రత్త. ఎప్పటి కేమిటో;

లక్ష్మమ్మ—గోటితో పోయేదాన్ని గొడ్డలికి తెచ్చారుమీరు. స్త్రీల చాతుర్యం కూడా చూస్తారు పురుషులిప్పుడు.

గోవిందరాజు—(కత్తి తెచ్చి తిమ్మరుసు చేతి కందిస్తాడు)

తిమ్మరుసు—(కత్తి పుచ్చుకుని వొరలోనుంచికొంచెం తీసి చూచి) మొన్ననే చికిలీ చేశాడు కిమ్మెరి. వెంటనే పని—(అర్థోక్తి)

లక్ష్మమ్మ—(ఆ కత్తి పుళాక్కుని) ఇంకోటి చూసుకోండి మీరు.

గోవిందరాజు—(ఉలిక్కిపడతాడు)

తిమ్మరుసు—(గంభీరంగా నిలిచి) ఏమిటీ ?

లక్ష్మమ్మ—తరవాత మాట్లాడుకుందాం.

తిమ్మరుసు—అంటే ?

లక్ష్మమ్మ—అక్కడ మీరూ యిక్కడ నేనూనూ.

తిమ్మరుసు—ఏమి టదీ ?

లక్ష్మమ్మ—అక్కడ మీ రేం చేస్తే, యిక్కడ నే నదీ. ముందు ఆడదాన్ని, తరవాత రెక్కలు లేని దాన్ని చేసి, నాగమ్మగారికి, చివరికి, సర్వనాశం చేస్తారా మీరు ? నేను చూస్తాను. దిక్కులేనివాళ్లకి దేవుడే దిక్కు. గర్వించకండి. జగన్నాథరథం కదిలిం దన్నారు మీరు. నిజమే. నాలుగు తలుపులూ బిగించి పట్టి బంధిద్దా మంటే పిల్లి, గుడ్లు పీకేస్తుం దని యెరుగుదురా మీరు ? సముద్రం చల్లని దైనా అందులో బడబానలం వుందనీ, రాక రాక అది పైకి వస్తే యిక పట్ట పగ్గా లుండ వనీ తెలుసునా మీకు ?......వెళ్లండి. (కత్తి మొన నేలమీద ఆనించి, ప్రత్యాలీఢపాదంగా నిలిచి, శిరసు వంచుకుని) నాకు సెల విప్పండి.

తిమ్మరుసు—(భార్య శిరస్సుమీద చెయ్యి వుంచి) తే. నీప్రయత్నం కొనసాగుగాక.

లక్ష్మమ్మ—(లేచి) సెలవు. (వెళ్లిపోతుంది.)

గోవిందరాజు—జయం కలగా లని దీవించా వేమిటన్నయ్యా ?

తిమ్మరుసు—ఏం ?

గోవిందరాజు—నీకు నువ్వే అపజయం—(అర్థోక్తి)

తిమ్మరుసు—అవును. కొడుకు చేతిలో తండ్రీ, భార్య చేతిలో భర్తా వోడిపోడం కంటే అందం యేమి వుందోయ్ ? సంగతి కనిపెట్టావా ? సంక్రమించిన అధికారం అన్యాక్రాంతం కాకుండా వుండడానికి ఆవిడ ప్రయత్నిస్తే, అధికారం సంపాదించుకోడాని కీవిడ ప్రయత్నిస్తారు. అక్కడ భర్త మంత్రీ, యిక్కడ భార్య మంత్రిణీ, ఎంత చక్కని సన్నివేశమో చూశావా ? ప్రపంచకంలో వొక్క నాకు తప్ప యిలాంటి యోగ్యత మరెవరికీ కలగలేదు. ఇక కలగదు కూడానూ.

గోవిందరాజు—చాలా తమాషాగా వుంది.

తిమ్మరుసు—ఇంకా సందేహమా ?

గోవిందరాజు—కాని వదిన వొంటరిగా వెడుతోంది. నీలమ్మ యిప్పుడే అల్లరి చేసి వెళ్ళింది. దారిలో కనబడితే—(అర్థోక్తి)

తిమ్మరుసు—కనబడడమే వస్తే వెంటనే కత్తు కలిసిపోతుంది. ఏమీ భయపడనక్కరలేదు.

తెరలో

"సూరప్పా"

"రథం వచ్చి సిద్ధంగా వుంది అమ్మగారూ"

"సరే"

తిమ్మరుసు—అప్పన్నని వోకమాటు తీసుకురా.

గోవిందరాజు—సరే. (వెళ్ళిపోతాడు)

తిమ్మరుసు—వుద్ధూరాలు పుట్టాయంటే ఆశ్చర్యమా ? మహారాజు, చస్తూ చస్తూ సుఖంలో వున్న ప్రాణాలను దుఃఖంలో వేసి పోయారు. ఎంగనివాళ్ళకి రాజ్యాశ పుట్టించారు. లక్ష్మీ మంత్రాంగంలో తిమ్మరాజు హత్య కోసం ప్రయత్నాలు జరుగుతాయి. నీలమ్మ, నామీద కసి అలా తీర్చుతుంది. దీని కంతటికీ యెదటి పచ్చ సహించలేని ఓబమ్మగారే కారణం. కృష్ణరాయడు లేకపోవా లంటే, యిప్పుడావిడకు మనసు దేనా తక్కే యోగం లేనట్టుంది............వీరభోజ్య మైన రాజ్యం కోమటియుక్తులకు నిలుస్తుందా ?

గోవిందరాజు—(నాదిండ్ల అప్పన్నతో వచ్చి) అప్పన్న వచ్చాడు.

తిమ్మరుసు—వచ్చాడా ? అప్పన్నా ! సంగతంతా గ్రహించావా ?

అప్పన్న—పూర్తిగా గ్రహించాను. తుపాను చెలరేగే టట్టుంది; కాని యిప్పటిమట్టుకి పట్నం అంతా నిమ్మకు నీరుపోసిన ట్టుంది.

తిమ్మరుసు—అంటే గుసగుసల్లో వుం దన్నమాట వ్యవహారం......సర్వసైన్యాధిపత్యం నీదీ. వెళ్ళిపో. జాగ్రత్త సుమా !

అప్పన్న—మీ కేమీ బెంగ అక్కరలేదు. అంతా నిశ్చలంగా వుంచుతాను.

తిమ్మరుసు—సరే. వెళ్ళు.

అప్పన్న—మంచిది. (వెళ్ళిపోతాడు.)

తిమ్మరుసు—గోవిందా !

గోవిందరాజు—ఏందు కన్నయ్యా ?

తిమ్మరుసు—విజయనగరంలో చెలరేగుతూ వున్న యీ అంతఃకలహాలు కారణంగా సామంతులలోనూ, సరదారులలోనూ స్వేచ్ఛావాంఛ పుట్టనచ్చు. శత్రువులు భేరీలు మోగించవచ్చు. జాగ్రత్త. పట్నం నీచేతిలో వుంచుతున్నాను.

గోవిందరాజు—సంతోషం. ఏమీ అపాయం రానివ్వను.

తిమ్మరాజు—మరి వెళ్ళిపో.

గోవిందరాజు—ఇదిగో, వెళ్ళిపోయాను. (వెళ్ళిపోతాడు)

తిమ్మరుసు—ఇది సుఖాంతం అవుతుందా, దుఃఖాంతం అవుతుందా ? చూస్తూ వుండగా వ్యవహారం యెంత ముదిరిపోయింది ?.........మునిగిపోయిం దేమీ లేదు. కంగా రెక్కువైంది. (చేతులు చూసుకుని) కత్తిమాట మరచేపోయాను......అక్కడికే వెళ్ళి పుచ్చుకుంటాను. కాకపోయినా, నరాల్లో సత్వం వుంటే యెదటివాళ్ళ ఆయుధాలు మనచేతికే వస్తాయి.

(వెళ్ళిపోతాడు)

రెండో రంగం

(నాగమ్మనగరు. ఒక వసార్లో నాగమ్మ పీట మీద కూచుని వుంటుంది. కైజారు ముందు పెట్టుకుని ఆమె కొక పక్కగా నీలమ్మ కూచుని వుంటుంది. అపనిమీదా, యీపనిమీదా, మధ్య మధ్య, దాసీలు వస్తూ పోతూ వుంటారు.)

నాగమ్మ—నేను పెద్దదాన్ని. నువ్వు చిన్నపిల్లవు. పైగా యిద్దరికీ దుఃఖం తలమునకలుగా వుంది. మనం పగ తీర్చుకోగలమా ?

నీలమ్మ—ఎందుకు తీర్చుకోలే మత్తయ్యా ? యథాశక్తి. ఎవరు చేసినా అంతే. పుట్టింది రాచకులం. పైగా, అపకారమూ, పరాభవమూ జరిగాయి. శరీరం దహించుకుపోతూవుంది. ఇక యీజన్మకి సుఖ మెలాగా లేదు. బతుకూ సందేహమే. వీలయినంత వర కేనా పగ తీర్చుకోకపోతే యిక చేసే దేం వుందీ ?

నాగమ్మ—నాకూ నీకూ భేదం వుంది.

నీలమ్మ—పాతా కొత్తానూ. అంతకంటే యేమీ లేదు. తిమ్మరుసయ్య చేసిన గాయంమీద మీరు కారం చల్లవద్దు.

నాగమ్మ—కొంచెం వెనకా ముందూ చూడవూ తల్లీ?

నీలమ్మ—వెనుక నుయ్యీ, ముందు గొయ్యీనీ. అడియాసలు వద్దు అత్తయ్యా!

నాగమ్మ—నీది వ్యగ్రోత్సాహం.

నీలమ్మ—కసకసే పగ తీర్చుకోవాలని పైనాసయి పోతున్నాను. తిమ్మరుసయ్యని విడిచిపెట్టినా యిబ్బంది లేదు; కాని ఆనిర్భాగ్యుణ్ణి పొడిచివెయ్యాలి.

నాగమ్మ—ఏనిర్భాగ్యుణ్ణి?

నీలమ్మ—వాణ్ణే...... తెలుసులేదూ? ఎవడి అధికారం నిలవదని చచ్చినరాజు ఇంత పని చేయించాడో—(అర్ధోక్తి)

నాగమ్మ—తిమ్మరాజునా?

నీలమ్మ—పేరుచ్చరిస్తే పాపం చుట్టుకుంటుంది. వాణ్ణే.

నాగమ్మ—(ఉద్రేకంతో) ఏమన్నావు కోడలా?

నీలమ్మ—(ఆవేశంతో) ఎవడిమూలంగా నాకు బావయ్యగారు లేకపోయారో ఆయేల్నాటిశనిగాణ్ణి హతంచేసి, మీ పెద్దననతికడుపున చిచ్చుపెట్టి—(అర్ధోక్తి)

నాగమ్మ—అదీ మాట! నీలం! ఎంత చల్లని మాట చెప్పావూ? ఒక్కమారు యిలా రా తల్లీ!

(నాగమ్మ చేతులు చాపుతుంది. నీలమ్మ దగ్గిరికి వెళ్ళి కూచుంటుంది. నాగమ్మ నీలమ్మని గట్టిగా కౌగిలించుకుని మూర్ధాఘ్రాణం చేస్తుంది.)

నాగమ్మ—నాకూనా! ఇక నీకు అడ్డు చెప్పను. ఎలా చేస్తావో ఆకార్యపనీ చేసేస్తేనా తరువాత నువ్వూ నేనూకూడా బావయ్యదగ్గిరికి సంతోషంగా వెళ్ళిపోవచ్చును.

నీలమ్మ—ఇంతవరకూ నాకు కసే గాని మీ ప్రోత్సాహం లేదు. ఇక చూడండి, ఈరాత్రి కడిచాటప్పటికి యేడుపులూ పెడబొబ్బలూనూ.

(అప్పుడొక దాసి లోపలికి వస్తుంది)

దాసి—లక్ష్మమ్మగారు వస్తున్నారుట అమ్మగారూ!

నీలమ్మ—తిమ్మరుసయ్య పెళ్ళామా? (లేచి వెళ్ళిపోతుంది)

నాగమ్మ—పరామర్శకి కాబోలు. మొగుడు మింగెయ్యడమూ, పెళ్ళాం వగచడమూనూ.

నీలమ్మ—(పరుగుపరుగున వచ్చి కైజారు దూసి చేతపుచ్చుకుని) లక్ష్మమ్మ ఖడ్గం పట్టుకుని వస్తోంది. నేను చెయ్యబోయిన పనికి బదులు చేస్తుంది కాబోలు. వచ్చిందంటే పొడిచేస్తాను. ఏ మత్తయ్యా?

నాగమ్మ—తొందరపడకు తల్లీ!

నీలమ్మ—ఇక నేను ఆగితే సత్తయ్యా!

నాగమ్మ—వచ్చిన పనేమిటో తెలుసుకోకుండా ముందుగా ముందే గేలం వెయ్యవచ్చునా అమ్మా?

నీలమ్మ—(మొగం వంచుకుని కూర్చుంటుంది)

దాసి—ఏమి సెలవు అమ్మగారూ?

నాగమ్మ—తీసుకురా.

దాసి—చిత్తం అమ్మా! (వెళ్ళిపోతుంది)

నాగమ్మ—వెంట యెవరైనా వున్నారా తల్లీ?

నీలమ్మ—ఆవిడ తమ్ముడు, మాచిరాజు వియ్యన్నగారు కూడా వస్తున్నారు.

నాగమ్మ—(ఆలోచిస్తూ) ఎందుకొచ్చి వుంటుందీ?

(అప్పుడు దాసివెంట లక్ష్మమ్మ, మాచిరాజు వియ్యన్న వస్తారు. దాసి పక్కకి తప్పుకుంటుంది. నాగమ్మ, మాచి, మొగం వంచుకుంటుంది.)

నీలమ్మ—(లేచి) అక్కడే నుంచో. అడుగు ముందుకు వేశావంటే బాగా జరుగదు.

లక్ష్మమ్మ—బాగా జరగదంటే?

నీలమ్మ—పొడిచేస్తాను.

లక్ష్మమ్మ—నియిష్టం. నాకేమీ అభ్యంతరం లేదు. నీకంత వుబలాటంగా వున్నప్పుడు నేనెందుకు కాదనాలీ? అయితే: ఇక్కణ్ణుంచి అడుగు ముందుకి వేస్తే కదా పొడవడం? పని వచ్చినప్పుడు నేను చెప్పే అడుగువేస్తానులే. నాగమ్మగారూ! తమకు గొప్ప ఆపద వచ్చింది.

అయినా నేనిప్పుడు పరామర్శ చెయ్యడం కోసం రాలేదు.

నాగమ్మ—భర్తగారు చేసిన దానికి తరవాయి తీర్చడానికి వచ్చారా? అది రాజుగారి ఆజ్ఞ అయితే యిది రాణీగారి ఆజ్ఞ గాబోలు.

లక్ష్మమ్మ—రాజు చచ్చిపోయాడు. ఇక రాణీ అంటే యెవరూ?

నాగమ్మ—(చకిత అయి చూస్తూ వూరుకుంటుంది)

లక్ష్మమ్మ—విజయనగరసింహాసనం యిప్పుడు ఖాళీగా వుంది. రాజే లేనప్పుడు రాణీ అంటే యేమిటి?

నాగమ్మ—తమ మాటలు విచిత్రంగా వున్నాయి. ఏదో కొత్తధోరణి స్ఫురిస్తోంది. కాని మొత్తంగా గూడా అవగాహన కావడం లేదు. తమరు, నేనుకున్నట్లు పరామర్శకోసం వచ్చివుండకపోతే, తమ వుద్దేశం యేమిటో స్పష్టంగా సెలవిప్పించండి.

లక్ష్మమ్మ—ముందు, తమరు, నాకొకటి దయచేస్తే తరవాత నే నంతా సవిస్తరంగా మనవి చేసుకుంటాను.

నాగమ్మ—అదేమిటీ?

లక్ష్మమ్మ—తమరు నాకు మంత్రిపదవి దయచెయ్యాలి.

నీలమ్మ—(ఉద్రేకంతో) వల్లకాదు. నువ్వు మాకక్కరలేదు.

నాగమ్మ—ఒక్క నిముషం వూరుకోతల్లీ! (లక్ష్మమ్మతో) తమకు మంత్రిపదవి యివ్వడానికి మాకేం వుంది లక్ష్మమ్మగారూ?

లక్ష్మమ్మ—ఉపయోగించుకోవాలనే సంకల్పం వుంటే అన్నీ వున్నాయి. నరసరాయలవారి దేవేరికి లేని దేమిటీ?

నాగమ్మ—దానివల్ల నాకేం వచ్చిందీ?

లక్ష్మమ్మ—ఆశ తెంపుకుని కూచుంటే నే నేం చెప్పగల నమ్మా?

నాగమ్మ—తమరు నాకు బోధపడేటట్టు సెలవిప్పించాలి.

లక్ష్మమ్మ—వీడి తరవాత రాజు కావలసినవాడు ఫలానా అని యిద్దరి మొగాల మీదా రాసివుంటుందా అమ్మా? రాజయోగం వున్నవాడు ఒకరాజుకి ఉత్తరాధికారి కావచ్చు. ఒక రాజ్యం అయినా కల్పించుకోవచ్చు. ఒకడి రాజ్యం అయినా ఆక్రమించుకోవచ్చు. రాజుల కొడుకు లెందరో భిక్షాధికారు లయిపోయారు. సామాన్యు లెందరో రాజు లయిపోయారు. తమభర్తగారి చరిత్ర మననం చేసుకుంటే చాలదూ అమ్మా?

నాగమ్మ—తమరు నామనస్సు కెక్కిస్తూ వున్న అమృతమో విషమో తెలవడం లేదు.

నీలమ్మ—విషం విషం. ఈవిడ మాటలు నమ్మకండత్తమ్మా!

నాగమ్మ—కాస్త ఓపిక పట్టమ్మా తల్లీ! ఏమంటారు లక్ష్మమ్మగారూ తమరూ?

లక్ష్మమ్మ—ఇప్పుడైనా నాకు మంత్రిపదవి యిస్తారా?

నాగమ్మ—బోధపడుతోంది. అదా సంగతి? అయితే ప్రయోజనం వుంటుందా?

లక్ష్మమ్మ—నాకు మంత్రిపదవి దయచేస్తే గాని వాక్కు అక్షరమైనా చెప్ప నిక.

నాగమ్మ—భల్లూకపు పట్టు పట్టారే? సరే మరీ. మోసం జరిగినా యిదివరకి జరిగిన విపత్తు కంటే గొప్పది జరగదు. (లేచి, లక్ష్మమ్మని సమీపించి) ఇదిగో నా భవిష్యదభ్యుదయానికి తమర్ని నామంత్రిగా ఏర్పరుచుకుంటున్నాను. (చేతిలో చెయ్యి వేస్తుంది)

లక్ష్మమ్మ—అంటే?

నాగమ్మ—నాకు పదవి వచ్చాక తమరు మంత్రు లన్నమాట.

లక్ష్మమ్మ—అయితే, నేను సలహాలూ ఆలోచనలూ అప్పణ్ణుంచే చెబుతాను.

నాగమ్మ—అయితే ఏమంటారూ తమరూ?

లక్ష్మమ్మ—ఆపదవి నాకిప్పుడే స్వాధీనం కావాలి.

నాగమ్మ—అయితే సరే. తమరు ఇప్పణ్ణుంచీ నాకు మంత్రిగా వుండండి. ఇదే మాట. (మళ్ళీ చేతిలో చెయ్యి వేస్తుంది)

లక్ష్మమ్మ—ఇక వినండి.

నాగమ్మ—సెల వివ్వండి.

లక్ష్మమ్మ—రాజ్యాలు మంత్రాధీనాలు. మంత్రులంటే మంత్రాలకు భౌతిక స్వరూపాలు. కనక ప్రభువులు మంత్రుల మాటలు పాలిస్తూ వుండాలి.

నాగమ్మ—సరే.

లక్ష్మమ్మ—అక్కడ భర్త మంత్రి, ఇక్కడ భార్య మంత్రిణి. తత్వం గ్రహించగలవాళ్ళ కేమీ వుండదు; గాని సామాన్యదృష్టికి మాత్రం యిందులో తీసినకొద్దీ అర్థా లున్నాయి.

నాగమ్మ—అవును.

లక్ష్మమ్మ—తమకు తీరని అపకారం జరిగింది. అపకారం అంటే అంతింతదీ యింతింతదీ కాదు, కొంపముంచిచ్చు. అయితే: ఈ అపకారం యెవరు చేశారని కాదు ప్రశ్న, ఎవరు చేయించారు? ఇది తమకు సంభవించడానికి కారణం వారేనా, సాధనం వారేనా,

నాగమ్మ—ఊహూ,

లక్ష్మమ్మ—తమ కుమారుల్ని చంపినవారు మావారే; కాని చంపించినవారు తమ సవతి కొడుకు.

నాగమ్మ—అవును. ఏమీ సందేహం లేదు. అందులో సవతి ప్రోత్సాహం కూడా చాలా వుంది. ఆవిడ నాకొడుక్కి విషప్రయోగం చేయించడానికి మూడుమార్లు ప్రయత్నించడం నే నెరగనూ ?

లక్ష్మమ్మ—అవునుగదా ?

నాగమ్మ—ఏగ్రహం వక్రించడంవల్లనో యిప్పుడిలా చేశారు; గాని అప్పుడు తమ భర్తగారే కాదూ నా తండ్రిని రక్షించినవారూ ?

లక్ష్మమ్మ—అంటే తమకి శత్రువు లెవరో సాధించవలసినవా రెవరో తెలుసు నన్నమాటే.

నాగమ్మ—కానివ్వండి.

లక్ష్మమ్మ—కానివ్వ మంటే కాదు. నామాటలు తమరు నమ్మారా లేదా ?......ఒకటి మనవి చేస్తాను ఆలకించండి. ఇప్పుడు నేను తమకి మంత్రిగా వున్నాను. ఒకర్ని నాశనం చేయించడానికి తమరు నిశ్చయించుకుంటారు. అది చెయ్యవలసిం దని నా కాజ్ఞాపిస్తారు. నేనా పనిచెయ్యాలా అక్కర్లేదా ?

నాగమ్మ—ఊఁ.

లక్ష్మమ్మ—ఊఁ అంటే కాదు. స్పష్టంగా సెల వివ్వండి.

నాగమ్మ—చెయ్యాలి.

లక్ష్మమ్మ—మావారు చేసిన పని అంతే.

నాగమ్మ—సరే.

లక్ష్మమ్మ—తమమీద మావారి కేమీ ద్వేషం లేదు. తమరుకూడా వారిని ద్వేషించకూడదు.

నీలమ్మ—ఇదా అమ్మా యెత్తూ? అత్తయ్యా! —(అర్ధోక్తి)

నాగమ్మ—ఇంకొక్క క్షణం వూరుకో తల్లీ! సెల విప్పించండి లక్ష్మమ్మగారూ!

లక్ష్మమ్మ—కృష్ణుడు ప్రయోజకుడు కనక తమ అనంతరం తమ కొడుక్కి రాజ్యం దక్కనివ్వ డేమో నని తమ సవతిగారు ఇంతపని చేయించారు. కృష్ణుడు లేకపోతే మాత్రం ఆపిల్లాడికి రాజ్యం తక్కకుండా చెయ్యడానికి మన కేమి అడ్డం ?

నాగమ్మ—బాగా సెలవివ్వండి.

లక్ష్మమ్మ—ఏరాజ్యంకోసం వారు మనకృష్ణుణ్ణి లేకుండా చేశారో, ఆరాజ్యంకోసం మనమున్నూ అకుర్రకుంకని లేకుండా చేద్దాం.

నాగమ్మ—చాలా బాగానే వుంది. కాని సాధ్యమా?

లక్ష్మమ్మ—అది సాధ్యపడుతుందా, రాజ్యం మనది. ఓడిపోతామూ? తమ కిదివరకే సర్వనాశం సంభవించివుంది.

నాగమ్మ—ఊహూ.

లక్ష్మమ్మ—అదీకాక: మనుష్యులు జయం అనుకుంటే అపజయం కావచ్చు. అపజయం అనుకుంటే జయమున్నూ కావచ్చు. ఇది చిట్టచివరగాని తేలే విషయం కాదు.

నాగమ్మ—అవును

లక్ష్మమ్మ—కనక ముందు మనం ఆపురుగును నలిపివేద్దాం

నాగమ్మ—(చకితయై నీలమ్మకేసి చూస్తుంది)

నీలమ్మ—బాగానే కనబడుతోంది. మనం అనుకున్నదీ యిదే కాదూ?

నాగమ్మ—ఇంకా సెల విప్పండి లక్ష్మమ్మగారూ!

లక్ష్మమ్మ—ఈపని చేస్తే వారూ మనమూ సమానమౌతాం. ఇక రాజ్యం—

నాగమ్మ—ఆమహారాజు కొడుకు అచ్చుతరాయుడుండనే వున్నాడు. ఆవిషయంలో మనకేమీ ఆలోచన లక్కరలేదు.

లక్ష్మమ్మ—అతడుమాత్రం కృష్ణుడికంటేయెక్కువా శోబమ్మగారికి?

నాగమ్మ—అవునుసుమండీ! వంశం అయినా నిలవనిస్తుందో లేదో ఆనాక్షసి.

లక్ష్మమ్మ—కనక సింహాసనం కూడా మన దృష్టిలో వుండవలసినదే.

నాగమ్మ—అయితే: మనం యింతపని చెయ్యగలమా లక్ష్మమ్మగారూ?

లక్ష్మమ్మ—ఎందుకు చెయ్యలేమూ? పురుషులయినా స్త్రీలయినా జీవనం వొకటే. పగలోనూ, ఆశలోనూ, ఫలంలోనూ, అనుభవంలోనూ స్త్రీ అనీ పురుషుడనీ యేర్పాట్లేమీలేవు. లోకవృత్తం పరిశీలిస్తే మొగవాడికంటే ఆడది లొచ్చు అని యింకా నిర్ధారణ కాలేదు. "మాకు అడ్డేమిటి?" అని గర్వించిన పురుషుల్ని స్త్రీలు బోల్తా కొట్టించిన సందర్భాలెన్నో వున్నాయి. రుద్రమ్మతల్లిని మరిచారా అమ్మా?

నాగమ్మ—సరే. ఇక ఆవిచక్షణ చెయ్యడం యెందుకూ? ఏటి కడ్డుపడదాం. అయితే డబ్బేమాత్రం కావాలంటారూ?

లక్ష్మమ్మ—ఖర్చుపెడితే కోట్లు చాలవు. లేకపోతే పని అడ్డదు. (పక్కకి చూసి) ఇలారా తమ్ముడూ!

వియ్యన్న—(చేతులు కట్టుకుని వచ్చి నాగమ్మ యెదట వంగి నుంచుని) తమ సెలవు కోసం యెదురు చూస్తున్నాను.

లక్ష్మమ్మ—ఇతను నాకు తమ్ముడు. మా పింతల్లి కొడుకు. పేరు మాచిరాజు వియ్యన్న. బావగారికి తీసిపోడు. తమరు మాతమ్ముణ్ణి పూర్తిగా నమ్మి ఈపనిలో నియోగించుకోవచ్చు.

నాగమ్మ—చిత్తం, అలాగే చేద్దాం.

లక్ష్మమ్మ—తగినంత పని కలిగే దాకా లోపలే వుందాం మనం. ప్రత్యక్షంలో సేనాధిపతి అయినా, మంత్రి అయినా, నౌకరు అయినా సర్వమూ మా తమ్ముడే.

నాగమ్మ—(వియ్యన్నతో) మమ్మల్ని వొడ్డెక్కించాలి తమరు. (చేతులు జోడించుకుని ప్రార్థిస్తుంది)

వియ్యన్న—పలినవారి సేవలో నాజీవితం ధారపోస్తాను. తమరు నిశ్చింతగా కూచోవచ్చు.

నాగమ్మ—ఇంకేంకావాలి మనకి?

లక్ష్మమ్మ—మా మరిది గోపిరాజూ, నాఅల్లుడు అప్పన్నా సమయానికి మన పక్షంలోనే వుంటారు. వారి నిబట్టి యింకా అనేకమంది వుంటారు. తమరు దిక్కుమాలిన స్థితిలో లేరు నాగమ్మగారూ!

నాగమ్మ—తమరుండగా నాకు దిక్కు లేకపోవడం యేమిటి లక్ష్మమ్మగారూ

లక్ష్మమ్మ—కనక, యిక్కడి సంగతి చెప్పండి. తమ ఆత్మబంధువులలో—(అర్ధోక్తి)

నాగమ్మ—నీలమ్మను చూస్తూనే వున్నారు తమరు.

నీలమ్మ—ఆపురుగును నేనే నలిపివేస్తాను.

లక్ష్మమ్మ—ఒక సంగతి, ముందు, తమతో మనవి చేసుకుంటున్నాను. ఒకరి మాటలు విని తమరు నన్ను మానించకూడదు. నేనేమి చెప్పినా వెంటవెంటనే జరిగిపోతూ వుండాలి.

నాగమ్మ—అలాగే జరుగుతాయి. తమయెడల నాకు పూర్తిగా విశ్వాసం కలిగింది. అయితే: మానీలం అలా యెందుకు చేసిందో—(అర్ధోక్తి)

లక్ష్మమ్మ—యెరుగుదును.

నాగమ్మ—నా కోడలిని తమరు క్షమింపకోరుతు న్నాను. లక్ష్మమ్మగారి పాదాలు పట్టుకో తల్లీ!

నీలమ్మ—చిత్తం. (వంగి, లక్ష్మమ్మ పాదాలు పట్టుకుని) నా సంగతి యెరుగుదు రన్నారు తమరు. క్షమించి రక్షించండి.

లక్ష్మమ్మ—(ఆమెని ఆదరంతో లేవనెత్తి) మీ రేమి చేశారో నేను మరచిపోయాను. మీరు కూడా మరిచి పొండి. మన మిప్పుడు పగ సాధించాలి. మా కృష్ణుణ్ణి కూడా మరిచిపోవాలి మీ రిప్పుడు.

నీలమ్మ—సాధ్యమా?

లక్ష్మమ్మ—సాధ్యం చేసుకోవాలి. మన పని అయే దాకా మరిచిపోవాలి. ఈలోపున మీరు కనక కృష్ణుణ్ణి తలుచుకున్నా రంటె మీ దీక్ష దుఃఖచ్ఛన్న మయి పోతుంది.

నాగమ్మ—అవునమ్మా! లక్ష్మమ్మగారి సెల వయే దాకా నా కడుపుచిచ్చు కూడా నేను మరిచిపోతాను.

నీలమ్మ—చిత్తం

లక్ష్మమ్మ—మే మిప్పటికి యింటికి వెడతాము. మళ్లీ యెప్పు డవసర మయితే అప్పుడు దర్శనం చేస్తాను. ఈ లోపుగా నాకొగ్గుండనే వున్నారు.

నాగమ్మ—బాగుంది. అవసర మయితే యాభై లక్షలు గుమ్మరిస్తాను.

లక్ష్మమ్మ—ఉండనివ్వండి. ఇప్పు డెందుకు తమ్ముడూ?

వియ్యన్న—పీకలమీదికి వచ్చేదాకా దమ్మిడీ అయినా కదపవద్దు. అవసరమునూ లేదు. మనకి సైన్యం లేదను కోవద్దు తమరు. ఖజానామీద కూడా మనకి చెలామణీ వుంది. తమరు ఆజ్ఞలు మాత్రమే దయచేయిస్తూ వుండాలి. చిత్తగిస్తారు కాదూ వియ్యన్న శక్తి సామర్థ్యాలూ?

లక్ష్మమ్మ—మరి శెలవు.

నాగమ్మ—సెలవు.

వియ్యన్న—శెలవు దయచెయ్యండి.

నీలమ్మ—చిన్నత్తయ్యా! సెలవు.

నాగమ్మ—అయితే, లక్ష్మమ్మ గారూ! నాయన కడ తేరినట్టే?

లక్ష్మమ్మ—తమ రతణ్ణి మరచిపోవాలి. మనస్సు రాయిచేసుకోవాలి.

నాగమ్మ—ఎందుకట్టె నయివున్నాను. అసలు మనస్సంటూ వొకటి వుంటేనా?

లక్ష్మమ్మ—సెలవు.

నాగమ్మ—సెలవు.

(లక్ష్మమ్మా, వియ్యన్నా వెళ్ళిపోతారు. నాగమ్మా, నీలమ్మా, వారినిద్దర్నీ సాగనంపుతారు.)

నాగమ్మ—ఇదంతా యేమి టంటావు తల్లీ?

నీలమ్మ—అన లేమి టయినా, చివరి కేమయినా సలహామాత్రం బాగుంది. బావయ్యగారిని కన్నందుకు తమరూ, కొలిచినందుకు నేనూ యింతకంటె చెయ్యవలసిం దేమీ లేదు.

నాగమ్మ—చంపి చచ్చిపోదాం. అంతే కాదూ?

నీలమ్మ—మన భవిష్యత్తంతా లక్ష్మమ్మగారి చేతిలో వుంది. ఇప్పు డేమీ తేలదు.

నాగమ్మ—మొగుడికి తగ్గ పెళ్లాం ఆవిడ. తమ భార్యే మనపక్షంగా వుండడంవల్ల తిమ్మరుసయ్యంగారు మనమీద అంత ఉగ్రత చూపించకూడదు. ఇది కూడా వొకందుకు మంచిదే.

నీలమ్మ—మా బావయ్యగారితో కూడా యీ సంగతి కొంచం ఆలోచించడం మంచిదండీ అత్తయ్యా!

నాగమ్మ—అవును నాకూనా. కబురుచేద్దాం. ఇంతలో మనం కాస్త ఫలహారం చేదాం రా తల్లీ.

నీలమ్మ—దయచెయ్యండి.

సశేషం

ఆంధ్రునికి ఆంధ్రదేశములో భిక్ష పుట్టడంలేదు

భావరాజు వేంకటకృష్ణారావుగారు బి. ఏ. బి. ఎల్

ఆంధ్రదేశానికి దూరదృష్టిగల నాయకుడు కావలయును. ఇపుడు దేశంలో చాలామంది నాయకు లున్నారు; కాని, ఈనాయకులు దేశానికి భవిష్యత్తునందు భాగ్యోదయ మగుటకు ఏమీ తోడ్పడరు— వీరి దృష్టి నేటి విపరీతపరిస్థితులలో కారుమేఘాలలో మెరిసే మెరుపువలె అదృశ్యమైపోవుచున్నది. ఈదేశీయనాయకులకు ఒక్క మహాలోప మున్నది: ఎవరికి వారే తాము అందరికంటె గొప్పవార మని అహంభావము నడినెత్తిమీదికి గుప్పెడు ఎదిగి ఉన్నది. ఈనాయకులు పరస్పరద్వేషములతో, అసూయలతో అల్లాడి, కుళ్లిపోవుచున్నారు. అంతకంటె దేశహితైకపరులై, తమ తమ హృదయాలను పరిశీలించుకొని, ఒకళ్ల ఉద్దేశములను ఒకళ్లు అర్థము చేసుకొని, తమ అభిప్రాయములను దిద్దుకొని, ప్రతికార్యము దేశక్షేమానికే వినియోగపడేటట్లు ప్రయత్నం చేస్తే చాలా బాగుంటుంది. నలుగురు నాయకులు ఐక్యభావము కుదిరేటట్లు నడుచుకుంటే మేలు. సొంత మేలు కొరకు నేటి శ్రీమంతులు లంపటాలుపడి గౌరవం పోగొట్టుకోవడం, వారికి శ్రేయస్కరం కాదు: దేశానికి ఉపయోగం లేదు.

* * * *

ఆంధ్రదేశంలో నాయకుల మని పేరుప్రఖ్యాతులు సంపాదించుకొన్న వారివల్ల ఆంధ్రుల కేమి భాగ్యము చేకూరింది? ఆంధ్రోద్యమమును నడిపిస్తా మని ఆశపెట్టి బొబ్బిలిరాజుగారు ముందుకు వచ్చారు. సగం త్రోవలో అటు యిటు గాని మహాసభలో (ప్రత్యేకాంధ్రరాష్ట్ర) నిర్మాణోద్యమమును వదిలిపెట్టి వెళ్లినారు. జమీందారుల సంఘంలో చేరడంచేత పల్లటీలుపడి, ఢిల్లీలోట రాజాగారికి అగ్రాసనం వస్తుందనో, లేక తమ సొంతలాభానికి ప్రయోజనకారిగా ఉంటుందనో, భయపడి ఆంధ్రోద్యమమును జారి, దిక్కులు లేక విడిచిపెట్టినారు. వారి నాయకత్వాన్ని అనుసరించిన వెంకటగిరిమహారాజాగారు ఇంగ్లండునకు వెళ్లినట్లే వెళ్లి అక్కడే మహారాజా దాట్లు ఉంటున్నారు—మహానుభావుడు, సర్ కూర్మా వెంకటరెడ్డినాయుడు గారు అదే దారి త్రొక్కినారు. సొంతలాభం ముఖ్యమేక పోయినారు. దేశమును వెనుకకు త్రోసి వేసినారు; లభ్యమయిన ఒక మంచి తరుణము ను బుద్ధిపూర్వకముగా పోగొట్టుకున్నారు. ఒకమారు తరుణం పోయిన తరువాత మరల రానున్నదా! ఆంధ్రదేశముపై ఆముగ్గురు మహానాయకులకు దయ లేక పోయినది. అయితే వారు మాత్రం ఆంధ్రుల ప్రతిభకు, నైజగుణసంపత్తికి ప్రత్యక్షసాక్ష్యము లైనారు. వీరి చర్య అంతా చూస్తూ వున్న ప్రపంచానికి, ఆంధ్రులలో ఐక్యభావం లేదు, దేశం అంటే అభిమానం లేదు; ఆంధ్రునికి ఆరంభశూరత్వము మెండు, కార్యాచరణమందు చాకచక్యము, పట్టుదల, దీక్ష తక్కువ. పసిబిడ్డలాగున కాస్సేపు ఏడ్చి, మళ్లీ యిట్టే అంతా మరచిపోతాడు, ఈఆంధ్రులను ఇట్టే సులభంగా త్రోవతప్పించి నడిపించవచ్చు. అని తోచింది. ఇటువంటి ఆంధ్రనాయకులను జూచి ఆంధ్రులు సంతాపము నొందుచున్నారు. చూచే పైవాళ్ళు అన్న ఆక్షేపణలకు వళ్ళు రగిలిపోతుంది, కాని నిస్సహాయతవల్ల అభిమానం పెచ్చురేగి వళ్లంతా దగ్ధమైపోయి శూన్యత్వం ప్రాప్తిస్తున్నది.

* * * *

అదివరకు చక్కగా సాగుతున్న ఆంధ్రోద్యమము కాంగ్రెసు వెల్లువరావడంతోనే కుంటిదై పోయింది. ఎదుగుతూ ఉన్న మొక్కకు విషవాయువు సోకినట్లయింది. తీగెలుసాగి పూవులుపూచి, ఫలము లొసగవలసిన పొదు, కుమ్మట్లోకి క్షీణించిపోయింది. ఆంధ్రోద్యమమును సాగిస్తూఉన్న దేశీయనాయకులు, కొండా వెంకటప్పయ్య, డాక్టరు పట్టాభి, ప్రకాశంపంతులు కాశీశ్వరరావుగారు నాగేశ్వరరావుగారు మొదలయిన మహానాయకులంతా, కనుచూపు మేరలో స్వరాజ్యం కనబడుతున్నట్లు భ్రమపడి, దేశాభ్యుదయమునకు పునాదివంటి ఆంధ్రోద్యమాన్ని తాత్కాలికంగా విసర్జించి కాంగ్రెసుఉద్యమంలోనికి ఉరికినారు. ఇతర ప్రాంతాలలో కాంగ్రెసు ఉద్యమం ప్రబలినా, అప్పటికి సాగుతూ ఉన్న మహోద్యమాలు అణిగిపోలేదు. అచ్చటి నాయకులు చాలా దూరదృష్టితో కాంగ్రెసు ఉద్యమంతో పాటు వెనుకటి వాటినిగూడా సమానంగా నడిపినారు—నాటితో, కాంగ్రెసుకు ఎక్కడా సంపూర్ణత రానీయలేదు. కాంగ్రెసు వచ్చి రాష్ట్రీయ సమస్యలను త్రొక్కివేయ నివ్వలేదు. ఏఉద్యమానికి అనుకూల్యమును నిర్వ్యాజంగా ఉంచి వ్యవహారం చక్కబెట్టుకున్నారు. కాని ఆంధ్రదేశంలో మాత్రం అట్లాగాక పోయింది. కాంగ్రెసు ఉద్యమం ప్రస్తుతంలో పరాభవం పొందినందుచేత ఆంధ్రోద్యమానికి కూడా వెన్నెముక విరిగిపోయినట్లయింది. పారకేంద్ల కృషి అంతా బుగ్గయిపోయింది. కాంగ్రెసువల్ల ఆంధ్రదేశానికి ఏమీ ఉపకారం జరుగలేదు. నాటికి నేటికి అనుకోవడమే—ఆంధ్రరాష్ట్రము ఎప్పుడైనా వస్తుంది ముందు స్వరాజ్యం సంపాదించాలని సంకుచితమైన, హ్రస్వదృష్టితో పలికిన డాక్టరు పట్టాభిగారి మాటలు చెవులకు ములుకులాగున ఉన్నాయి. ఆంధ్రరాష్ట్రం రాలేదు కదా, స్వరాజ్యంమాట ఎండమావులలో ప్రతిచ్ఛాయకోసం వెదకడంలాగున అయినది. ఇంకెన్ని సంవత్సరాలు, ఇపుడు పెరిగిన వైషమ్యాలు, కక్షలు మొదలయిన విషవాయువులను సంహరించి ఐక్యభావంతో పనిచేసి స్వరాజ్యం సంపాదించడానికి కావాలో! ఇదివరకు గాంధీగారు ఒక యేడాదిలో వస్తుందన్నారు స్వరాజ్యం. మొన్న సరోజనీదేవిగారు ఐదేండ్లయినా పట్టుతుందన్నారు ఐదేండ్లు, ఏడయిఏండ్లు కావచ్చును. ఆంధ్రదేశంవంటి పెద్దరాష్ట్రంలో ప్రజకు వెన్నెముక విరిగిపోయిన తరువాత, దేశాభ్యుదయమునకు అత్యవసరమైన ఆంధ్రోద్యమము వైరతలలు వేసినతరువాత, తలపెట్టిన ఒక్క ఉద్యమమూ కొంచెమైన ఫలవంతము కాకపోయినప్పుడు ప్రజకు కాంగ్రెసు నాయకులయందు ఏవిధంగా విశ్వాసం ఉంటుంది? కాంగ్రెసువల్ల ఆంధ్రదేశానికి, తన శక్తిసామర్థ్యములందు అవిశ్వాసం జనించింది. అవిశ్వాసం కలిగినతరువాత, మళ్ళ కూడ గట్టుకొని రాగల మహానాయకుడు ఆంధ్రదేశంలో పుట్టు

తాడన్న ఆశ నిరాశ కావచ్చును. కాంగ్రెసు ఉద్యమం వచ్చి ప్రజలలో ఓరిమి, పరస్పర విశ్వాసము, జట్టుగూడి కృషిచేయుట మొదలయిన మంచి గుణాలను మంటగలిపివేసింది. కాంగ్రెసు వాళ్లే తమలో, శిక్షణలేదని గోలపెట్టుతున్నారు. కాంగ్రెసువాళ్లలో జెయిలుకు వెళ్లితేనేగాని దేశభక్తుడు అనిపించుకోడానికి ప్రాప్తిలేదన్న సంకుచిత మూఢభావం జనించింది. అందుచేత ఇతరులన్నా, యితర ఉద్యమాలన్నా ఈర్ష్యపుట్టింది. అందరానిపండ్లకు అర్రులు చాచి ఉన్నది కాస్తా పోగొట్టుకున్నాడు ఆంధ్రుడు వెనుకటి ఈసపు కథలలో చెప్పిన పేరాసగల కుక్క కథలోవలె. కాంగ్రెసు ఉద్యమం రావడంవల్ల ఆంధ్రుడు ఆంధ్రదేశంలోనే కాదు, బయటకూడా పలుకుబడి గౌరవం పోగొట్టుకొన్నాడు. చివరకు కాంగ్రెసు ప్రెసిడెంటుపదవి కాంగ్రెసుపుట్టి ఏభయి యేండ్లయినా, ఆంధ్రునికి ఒకమారయినా లభించలేదు. ఇప్పుడు లభిస్తుందని ఆశకూడా లేదు. చివరకు ఆంధ్రోద్యమం వదలిపెట్టి, కాంగ్రెసు ఉద్యమం చేపట్టినందువల్ల, ఆంధ్రునికి ఆంధ్రదేశంలోనూ స్థితి లేకపోయింది.

* * * *

మన ఆంధ్రనాయకులను విమర్శిస్తూ వ్రాసిన వ్యాసములకు నన్ను ఎక్కువ తప్పుపట్టినారట. నా అభిప్రాయం తెలుసుకొనక తిట్టినారు. నాదోషం ఉంటే కోపం వహించండి— వెనుక ఒకమారు— వీరేశలింగం, అప్పారావుగార్లను నేను గట్టిగా విమర్శించాను— వాళ్ళు తమ దేశాన్ని, తమ తోటి ఆంధ్రులను నిరసించి, హేళన చేసినారు— వారు వ్రాసిన వ్రాతలకు ఆంధ్రుడు— జాతీయాభిమానం గల ఆంధ్రుడు, పూర్వచరిత్ర కొంతవరకైనా తెలిసిన ఆంధ్రుడు లోలోపల దుఃఖమును మ్రింగినాడు. ఒకమాటు కూకటివ్రేళ్లతో ఆంధ్రజాతీయాభిమానము, సంప్రదాయములు, గుణసంపత్తి మళ్లీ తలవేయకుండా ఎండిపోయినవి. వారి వ్రాతలతో తప్పులున్నచోట, ఎరిగి దిద్దుకొనే శక్తి, ఉడుకెత్తినట్లు నశించిపోయింది. దేశంలో పూర్వం నుంచీ వస్తూ కొనఊపిరితో ఉన్న వెలుగు ఒక్కసారిగా ఆర్పివేయబడినది. ఇపుడు తిరిగి ఆఆంధ్రజ్యోతి వెలిగించగల నాయకుడు ఆంధ్రదేశంలో అవతరించేటంతవరకు, మనము ఇప్పుడున్నరీతిగానే. దైన్యమునందు పొర్లాడుతూ ఉండాలి!

* * * *

ఈ ఇరవయ్యోశతాబ్దం ప్రారంభించినప్పటినుంచి, ఆంధ్రునికి ఆంధ్రదేశం పొలిమేరలు దాటి వలసపోయినవాడు గాని భిక్షు పుట్టక పోతున్నది. ఆంధ్రదేశంలో ఉండిపోతే చిత్రావూరి యజ్ఞేశ్వర చింతామణి, ఈడ్పుగంటి రాఘవేంద్రరావుగార్లకు పేరుప్రఖ్యాతులు ఎంతవరకూ వచ్చేవో! వారి గొప్పదనము ఆంధ్రదేశం గ్రహించడం లేదు. ఇంకా కొన్ని దశాబ్దాలవరకు గ్రహించలేదని నిశ్చయంగా చెప్పవచ్చును. కుందూరి ఈశ్వరదత్తును చూడండి. చావలి హనుమంతరావు, కపుతా రామమోహనశాస్త్రి, అతని సోదరుడు, మొదలయినవాళ్లను ఎందరినో చూపించవచ్చును. ఒక పెద్ద జాబితా వ్రాయ నక్కరలేదు. కండ్లువిప్పి, కలయజూస్తే ఆంధ్రభూమిని విడిచి పెట్టి పైకి వెళ్లిన ఆంధ్రుడే పైకి వచ్చి ధ్రువనక్షత్రంలాగున కనబడుతున్నాడు. ఈ దేశంలో పుట్టి పెరిగి, చచ్చిన ఎంతగొప్పవాడినైనా ఈనాటి ఆంధ్రులు— కొన్ని కారణాలవల్ల— మెచ్చుకోజాలకున్నారు. వారి కళ్లకు మశకాలవంటి చిన్న తప్పులు, ఒకరిని బాధించని లోపములు, గోరంతలు, కొండంతలుగా కనబడుచున్నవి. ఈనాడు ఆంధ్రుడు, ఎవరి గొప్ప మెచ్చడు. తన సాటి ఆంధ్రుడు గొప్పవాడవుతున్నాడని సంతోషించి, తాను వీరారాధన చేయుటకు మారుగా, వాడు ఆగొప్పదనమునుండి, బూడిదలో పడిపోయేవరకు నిద్రపోడు. ఒప్పులు వెదకి, కుప్పలుగా చూపించడం ఆంధ్రునికి గిట్టదు. గొప్పదనం— ఎంత ఉన్నా చిన్న చూపుతో చూడడం ఆంధ్రునికి ఎంతో ఉబలాటం కలిగించే పని— ఎందరో ఆంధ్రులు ఈ దేశం విడిచిపోయి పైదేశాలలో పేరు తెచ్చుకొని బ్రతికినందువల్ల, ఆంధ్రదేశానికి రావలసిన ప్రఖ్యాతి, కలగవలసిన భాగ్యము పొందవలసిన ఉచ్చదశ— ప్రాప్తించడం లేదు.

* * * *

ఆంధ్రులవి అసలు మొదట్లో, సంగీతము, నృత్యము, అభినయము మొదలయిన లలితవిద్యలు. వారికవి పూర్వయుగములందు వెన్నతో పెట్టినవి. పూర్వాంధ్ర చక్రవర్తుల శాసనములను విలాసంగా చూచినప్పుడు వారు కవిగాయక కల్పవృక్షులను బిరుదును గర్వంగా ధరించినట్లు తోచుచున్నది. వారు "సకలకళా కోవిదులు". రెండు వేలేండ్లనుంచి ఆంధ్రదేశాధిపతులు, నటులను, గాయకులను రావించి పోషించినట్లు చరిత్ర చాటుచున్నది. సుమారు నూరు నూటయేబది సంవత్సరములనుండి నాట్యము, అభినయము, సంగీతము మొదలయిన విద్యలన్నీ మన ఆంధ్రభూమిలో అంతరించిపోయినవి. కూచిపూడి భాగవతులు, సంగీతపాటకులు, నటులు వస్తే వారిని సత్కరించి వారి విద్యను పోషించడానికి మారుగా, వారిని, వారి విద్యను కూడా హేళన చేసి నిరసించినారు ఆంధ్రులు. ఆంధ్రదేశంలో స్వదేశ ఆంధ్రులకు— ఆంధ్రదేశపు లలితకళలకు నివాసం లేకుండాపోయింది. భరత నాట్యము, అభినయము సంగీతము మొదలయినవి పరిసరప్రాంతములందు తల దాచుకొనుటకు పారిపోయినవి. పూర్వము ఆంధ్రదేశంలో ఈకళోపాసకులు ఏవిధంగా తమ విద్యలను ప్రదర్శించి, ప్రజల హృదయముకు ఆనందము కలుగజేసేవారో, వారి విద్య ఎట్టిదో, స్వరూపము కాదు కదా, మచ్చుకు కూడా మనకు నేడు కరవైపోయింది. ఈదుస్థితి తలచుకుంటే అశ్రుకణములు దొరలుతవి. ఆంధ్రుల విద్య అంతా అరవలు పోషించుకుంటూ ఆదరము చూపిస్తున్నారు. తిరిగి మన విద్యలను మనము అలవరచుకొని, మన దేశానికి కొనిపోతామేమో అన్న భయం చూపించి, మనలను దగ్గరకు రానీయకుండా ఉన్నారు. ఆంధ్రుల సంగీతము, భరతనాట్యము, ఆంగికాభినయము పూర్వం ఆంధ్రభూమిలో ఏలాగుండేవో చూపించేవారు ఇప్పటికీ తమిళనాడులో ఉన్నారు. తంజావూరు జిల్లాలో కావేరినది పారే సీమలలో మేలత్తూరు, శూలమంగళం ఉత్తుకాడు మొదలయిన గ్రామాలలో ఈ విద్యలన్నీ కూచిపూడిలో వర్ధిల్లినట్లు

నేటికి కూడా ప్రవర్ధమానంగా పెరుగుతూ ఉన్నవి. అక్కడ ఉన్న అరవవారికి తమ అరవంమీదకంటె, సంగీతానికి నెలవయిన ఆంధ్రం మీదనే అభిమానం మెండు—అక్కడి భాగవతులు, కథ—కలాపం అంతా ఆంధ్రంలో వినిపిస్తారు. ఆంధ్రంలో సంగీతం పాడుతారు. ఆంధ్రంలో రచించిన దరువులు పాడుతూ, నృత్యం చేస్తూ, అభినయం చేస్తూ నాటకములాడుతారు. మనమిక్కడ, మన దేశంలో అసహ్యించుకొంటున్నవల్ల, వీధినాటకములు, భాగవత కలాపములు, మొదలయినవి శల్యగత ప్రాణములతో ఉంటున్నవి. వీటిమీద విద్యాధికుల మన్నన [illegible], ప్రభుత్వానికి ఆదరం లేదు. చివరకు అవి ఎలావుంటవో, మనము చూద్దామనే ఉబలాటమే లేదు.

*　　*　　*　　*

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం రాకపోయినా, అట్టిది కొంతకాలం దాకా రాకుండా వుండడానికి ఆంధ్రయూనివర్సిటీ [illegible] ది. యూనివర్సిటీ వచ్చిన తరువాత ఆంధ్రులకు ఏమీ ఉపకారం జరగలేదు. ఉపకారం లేకపోతే పోనిస్తాము, అపకారం మాత్రం జరిగింది. [illegible] వచ్చి [illegible] ఆంధ్రయూనివర్సిటీ వచ్చి, కలుగుతూ, పెంపొందుతూ ఉన్న ఆంధ్రుల ఐకమత్యమును [illegible] చేసింది. [illegible] ఆంధ్రదేశంలో ఉన్న [illegible] ఏకైకభాషయు [illegible] లేదు. [illegible], యూనివర్సిటీ [illegible] కలిగిన [illegible] — [illegible] వారు ఏమీ తోడ్పడలేదు. ఆ ప్రదేశం [illegible], ఆంధ్రులు [illegible] ఏకైకభాషయు [illegible] ఉండే [illegible] వంటివి కావు. [illegible] దేశీయులు స్వాభిమానము, స్వదేశాభిమానము [illegible] ఉన్నాయి. ఆంధ్రులకు ప్రత్యేకించి [illegible] వంతగా దీక్ష లేదు—దేనికైనా [illegible] ఆంధ్రులు తమలో ఉన్న లోపము తెలుసుకొని తప్పు దిద్దుకోను—ఆంధ్రయూనివర్సిటీ మాట వచ్చింది కొంతవరకు కోవలసివచ్చింది. ఆంధ్రయూనివర్సిటీవల్ల, ఆంధ్రదేశానికి [illegible] కలుగలేదంటే, చూపడానికి ఉదాహరణాలు చాలా ఉన్నవి. మొదటిది ఆంధ్రభాషకు ఏమీ ఉపకారం జరుగలేదు. ఇప్పుడు దక్షిణాన మళయాళీలు, ఉత్తరాన అస్సామీలు తమకు ఒక ప్రత్యేక విశ్వవిద్యాలయము కావలెనని గోలపెట్టుతున్న సంగతులు? తమ భాష అభివృద్ధిపొందడి, తమ ప్రత్యేక జాతీయత ఏర్పడి, వృద్ధిపొందడానికి వలెననే కదా! అవాలులు [illegible] చెవులు గింగురుమనేటట్లు చెబుతున్నారు. ఆలాగే సింధీలు మహారాష్ట్రులు కూడా ప్రత్యేక విశ్వవిద్యాలయాలు కోరుతున్నారు. వారికందరికి తప్పకుండా విశ్వవిద్యాలయాలు సంపాదించుకొనవలసినదే! కాని ఆంధ్రయూనివర్సిటీవంటిది మాత్రంవద్దు. దేశభాష, దేశచరిత్ర అంటే అభిమానం చూపించే యూనివర్సిటీ అయి యుండాలి. వారిపుడు ప్రకటిస్తూ యున్న ఆశయములను ఆచరణలో పెట్టగలిగే యెడల అన్ని విధములచేతను కేరళయూనివర్సిటీ అస్సాము యూనివర్సిటీలు తప్పకుండా ఆంధ్రయూనివర్సిటి కంటే చాలా బాగా వర్ధిల్లగలవు దేశాభ్యుదయమునను తోడ్పడగలవు. మన ఆంధ్రయూనివర్సిటీ నెలకొల్పబడిన తరువాత స్థాపింపబడిన అణ్ణామలై యూనివర్సిటీ తమిళభాషను అభివృద్ధిపరచి, తమిళచరిత్రను ఉద్ధరించి తమిళప్రతిభను, తమిళుల ఔన్నత్యమును తమిళప్రజకు చాటి చెప్పవలయునను సంకల్పముతో పనిచేయుచున్నది. మద్రాసు విశ్వవిద్యాలయము కూడా అంతే. ఆంధ్రంమీద మద్రాసు విశ్వవిద్యాలయమునకు కొంచమైనా అభిమానమున్నది. తమిళనిఘంటువు (టమిల్ లెగ్జికను) లాంటిది ఆంధ్రములో వ్రాయించడానికి పూనుకొనకపోయినప్పటికి, ఆంధ్రభాషకు ఆంధ్రవాఙ్మయమునకు పరిశోధన కొంత ఆవశ్యకమని యెంచి అందుకు తగిన పండితబృందము నైనా ఏర్పాటుచేసింది. అటువంటి మాట ఆంధ్రయూనివర్సిటీలో స్మరించరాదు. పైకి అంటే మహాపాతకం కూడాను. పైవారికి కోపం వస్తుంది. ఓడ్డెనాడు తెలుగుని గొప్పవాలకి పనివాడలపై ఎంత ద్వేషమున్నటువంటో, ఆంధ్రయూనివర్సిటీకి ఆంధ్రభాషపై అంత ప్రేమ ఉన్నది! ఈ మన్యం, ఒకమాట, ఆంధ్రయూనివర్సిటీ పోషకులయిన శ్రీజయపురం మహారాజావారు, శ్రీ పిఠాపురం మహారాజులుంగారు, ఆంధ్రంలో స్వాతంత్ర్యమైన కవిత్వము, నాట్యము, మొదలయినవి ఏమీ లేవని విచారించినారు. వారు విశ్వాసం; ఆంధ్రపండితులు లేరు అని ప్రఖ్యాపించినారు. వారన్నది, అవునో కాదో చెప్పడానికి ఆంధ్రయూనివర్సిటీకి తాహతు లేకపోయింది. ఆంధ్రులకు ఆంధ్రాభిమానం ఉంటేకదా! యూనివర్సిటీ కలిగిస్తే కదా!

ఆంధ్రయూనివర్సిటీ ముందు భాండాగారము. అందుకు ఆంధ్రభాష అభివృద్ధిపొందడానికి వీలయిన గ్రంథములు అందులో ఏమీ లేవు. ఆంధ్రభాషకు ఏమి గ్రంథములు అవసరమో తెలియడానికి, తెలిపితే తెలుసుకోడానికి యూనివర్సిటీ లైబ్రేరియను ఆంధ్రుడైతే గదా! ఆంధ్రదేశంలో, ఆంధ్రులలో ఆ పదవికి తగిన పండితులు లేనట్లు పైనుంచి తెచ్చుకున్నాము. ఆంధ్రునకు ఆంధ్రదేశంలో ఆదరణ ఏది! ఆంధ్రభాషకు ఒక రీడరు పరిశోధనకు ఒక పరిశోధనశాఖ కరవుగా నున్నది. ఇపుడున్న లెక్చరర్లకు పండితులకు భాషావిషయక పరిశోధనకు [illegible] లేనేలేవు. ఆంధ్రభాషాపరిశోధనకు సాధనము లయిన పాళీ, ప్రాకృత, సంస్కృతభాషలకు ఆంధ్రయూనివర్సిటీలో పండితులు లేరు. ఉపాధ్యాయులు లేకపోయినప్పుడు, విద్యార్థులు ఎక్కడినుండి వస్తారు? ఉపాధ్యాయులు, పండితులు ఉండి పరిశోధన చేస్తూ ఉన్ననాడు, ఆంధ్రయూనివర్సిటీ పేరు సార్థకమవుతుంది. బహుశః యూనివర్సిటీ అధికారులకు ఆంధ్రంమీద అభిమానం లేదు కాబోలు! వారు ఆంధ్రులుగారో! ఆంధ్రభాషమీద ఎంత నిరభిమానమో ఆంధ్రచరిత్ర దక్షిణదేశచరిత్రములపై కూడా అంత అనాదరణమే? ఇతరవిశ్వవిద్యాలయములు, వాటిలో ముఖ్యములయినవి; కలకత్తా, అలహాబాదు, లక్నో, బొం

బొంబాయి, ఢక్కా, మద్రాసు, మైసూరు, పంజాబు, బెనారసు హిందూ యూనివర్సిటీలు, హిందూదేశచరిత్ర, అందు ముఖ్యముగా పరిశోధింపవలసియున్న దక్షిణదేశముల చరిత్ర, ఆంధ్రదేశచరిత్రలకు ప్రాముఖ్యము నిచ్చి, వాటి పరిశోధనల నిమిత్తము పండితు లయిన వారిని రీడర్లుగా నియమించి కృషి చేస్తూ ఉంటే, ఆంధ్రయూనివర్సిటీ ఆంధ్రదేశచరిత్ర, భరతఖండచరిత్ర యందు మరుపునకు రాని—సుమ్మారు మహాసామ్రాజ్యములను నిర్మించిన మహాంధ్రజాతియొక్క చరిత్రను బోధించుటకు గాని, పరిశోధన చేయుటకు గాని ఏర్పాటులు చేయలేదు.

ఆంధ్రయూనివర్సిటీ అధికారులకు ఇది తోచలేదో? తోచినచో ఇట్లేల యుపేక్షను, ఔదాసీన్యమును చూపింతురు! ఆంధ్రభాష అన్నా ఆంధ్రదేశచరిత్ర దక్షిణదేశచరిత్రలన్నా, ఆంధ్రయూనివర్సిటీ అధికారులకు సహింపరాని ద్వేషం. ఇది చాలా దుస్సహమైన విషయము. దుఃఖకరమును, సంతాపకరమును కూడాను. కాని ఆంధ్రుల మొఱ ఆలకించే దైవం లేడు!

* * * * * *

ఈ మధ్యను ఆంధ్రయూనివర్సిటీ వారు ఎకనామిక్సు, పొలిటిక్సు ప్యూర్ కెమిస్ట్రీ, అప్లయిడు కెమిస్ట్రీలు బోధనచేయుటకు పలువురినో, ఇద్దరినో ఆచార్యులను (ప్రొఫెసర్లను) పెద్దపెద్ద జీతాలనిచ్చి నియోగిస్తారని తెలియుచున్నది. ఈ పెద్ద యుద్యోగాలకు ఆంధ్రులలో పండితులు, పరప్రాంతాలవారికి ఏమాత్రము తీసిపోని పండితు లుంటే, వారిని, ఏర్పాటు చేస్తారేమో చూడవలసియున్నది. అలాగున చేయని నాడు ఆంధ్రునకు ఆంధ్రయూనివర్సిటీవల్ల వాత్సల్యము లేదన్న మాట!

మనదేశంలో ఉన్న సంస్థానము లన్నింటిలో వెంకటగిరి, విజయనగరములు పెద్దవి; పిఠాపురం మొదలయినవి కూడా ఉన్నవి. వెంకటగిరి, విజయనగరములు స్వదేశసంస్థానము లయి, స్వపరిపాలనము అనుభవిస్తూ ఉంటే ఆంధ్రదేశానికి కొంత లాభం ఉండేది—ఆంధ్రుల ప్రతిష్ఠ, ప్రాచీనసంప్రదాయములు, ఔన్నత్యము, కొంతవఱకైనా మనకు కంట్లబడుట కనిపిస్తూ ఉండేది. కన్నడులకు మైసూరు ఉన్న దంటే, దానిలాభం ఎంత ఉన్నదో, ఆంధ్రుడు ఒకసారి మైసూరు రాజ్యాన్ని, కన్నడదేశం తిరిగి చూచిరావలెను. అప్పుడు గాని ఆంధ్రదేశంలో స్వపరిపాలనము గల సంస్థానములు ఉంటే వచ్చే ఫలము బోధపడదు—మళయాళీలు ఇంత పైకరావడం కొచ్చి, తిరువాన్కూరు రాజ్యము లుండుట ట్టి యని అక్కడకు వెళ్లి చూచి వచ్చిన వారు చెప్పగలరు. ఈ వెంకటగిరి, విజయనగరములు, స్వపరిపాలనము గల సంస్థానము లయి యుంటే, ఆదాయమునందు, వైశాల్యమునందు, భాగ్యసంపత్తియందు, ఇందూరు, బరోడా, తిరువాన్కూరు సంస్థానములతో సరిసమానమైన పదవి నందియుండేవి. ఆంధ్రులకు ఆభాగ్యం ఆదిలోనే లేకుండా పోయింది. కాని ఉన్న భాగ్యం కూడా అనుభవించడానికి ఆంధ్రుడు నోచుకోలేదు—ప్రత్యేకాంధ్రరాష్ట్రము, ఆంధ్రనగరము లేకపోవడంచేత ఈసంస్థానాధిపతులు తమ డబ్బంతా ఇతరరాజధానినగరాలలో ఖర్చుపెట్టి, ఆంధ్రదేశానికి సౌభాగ్యము మరింత దూరం చేసేస్తున్నారు. విజయనగరం మహారాజా—ఇప్పుడు పదచ్యుతుడైనాడు—, కాని పదవి ఉన్న నాడు దేశంమాట గాని, తన సంస్థానము యొక్క పూర్వపు సంప్రదాయముల మాట గాని, ఔన్నత్యము గాని ఒకనాడు తలచుకోలేదు. భగవంతు డిచ్చిన ఐశ్వర్యమును, పదవిని, దేశంకోసం, తమకోసం సద్వినియోగం చేసుకొని కీర్తిని సంపాదించుకోడానికి ఆంధ్రదేశంలో పుట్టిన శ్రీమంతులు పెట్టిపుట్టలేదు. విజయనగరమహారాజకుమారులైన శ్రీపూసపాటి కుమారఅనందగజపతిమహారాజులుంగారు ఆంధ్రదేశపు సంస్థానాధీశులైనను ఆంధ్రదేశంలో, తనకు మిక్కిలి ప్రియతమమైన క్రికెట్టుఆటనుపోషించడు. ఆంధ్రదేశంలో జీవం కూడా కళతో పాటు కుప్పించిపోతూ ఉన్నది.

* * * *

ఇంతెందుకు! ఆంధ్రదేశంలో ఒక ఆంధ్రదైనికపత్రిక కంటె, ఎక్కువ పత్రికలకు తావు లేకుండా ఉన్నది. వారపత్రికలు, మాసపత్రికలు ఉన్నాయంటే ఏవో ఒకటిరెండు పత్రికలు మినహాయిస్తే మిగిలినవాటికి దినదినగండము దీర్ఘాయువు అన్నట్లున్నది. ఒక అణా చొప్పున ఇచ్చి, ఎన్ని మార్లైనా కాఫీ కప్పులు త్రాగును కాని చదువుకున్నవాడనని గర్వపడే ఆంధ్రుడు, సొంతానికి ఒక అణా ఇచ్చి ఒక ఆంధ్రపత్రికను కొని చదవడు. అతని కది అవమానంగా వుంది. కాని ఆంధ్రమును ఈసడించుకొని, హిందీని చూచి మురిసిపోతున్నాడు.

* * * *

వేయిమాట లెందుకు! ఎటు చూచినా ఆంధ్రులకు ఆంధ్రదేశంలో యోగం పట్టడం లేదు. భాషాభివృద్ధి, జాతీయాభివృద్ధి కూడా కనుబొమలపైనది వెంట్రుకలవలెనే ఎదుగు బొదుగు లేకుండా ఉన్నాయి. ఇంతకీ చెప్పవలసిన మాట ఆంధ్రునకు ఆంధ్రదేశంలో భిక్ష పుట్టడం లేదు!

విరాళములు

ఈ నెలలో ప్రబుద్ధాంధ్రను సత్కరించినవారు

౧	శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు ఆంధ్రభారతీపత్రికల అధిపతులు	మదరాసు	౨౫-౦-౦
౨	శ్రీ నాపిళ్ల వేంకటేశ్వరశాస్త్రిగారు త్రిలింగ, ఫెడరేటెడ్ ఇండియా పత్రికల సంపాదకులు	మదరాసు	౧౦-౦-౦
౩	శ్రీ వెనుకుమూడి వేంకటకృష్ణారావుపంతులుగారు గవర్నమెంటు తెలుగు ట్రాన్సులేటరు	మదరాసు	౫-౦-౦
౪	శ్రీ కె. రామనాథంపంతులుగారు బి. ఏ.	మదరాసు	౫-౦-౦
౫	శ్రీ జి. భాస్కరరామచంద్రరావు పంతులుగారు ఉలవభద్ర ప్రొప్రయిటరు.	పర్లాకిమిడి	౫-౦-౦
౬	శ్రీ కంభంపాటి సత్యనారాయణగారు లాండులార్డు	అవిడిగ్రామం	౫-౦-౦
౭	శ్రీ కె. సూర్యనారాయణగారు	మద్రాసు	౫-౦-౦

చిన్నయసూరి ప్రయోగ విమర్శనము

గిడుగు వేంకటసీతాపతిగారు—బి. ఏ. ఎల్. టి

"ఉదయిని" సంపుటము ౧. సంచిక ౪ లో "శృంగాటక" మనే శీర్షిక క్రింద విమర్శకు లెవరో కొన్ని విషయములు ముచ్చటిస్తూ,

"చిన్నయసూరి పాండిత్యం ఆక్షేపణకు పాత్రమయింది. వ్యాకరణదోషమే దొరికేందట—అట! "వినోదిని" (ఈ ఆగస్టుసంచిక) సమాలోచనలో 'నీతిచంద్రిక' తొలివాక్యం చిన్నయసూరికి అప్రతిష్ఠ తెచ్చింది; "గంగాతీరమున సకలసంపదలు కలిగి పాటలీపుత్రమను నగరము కలదు." అని ఆవాక్యము. "కలిగి" అన్వయం "చిన్నయ్య అయినా చెప్పలే" దనుకొన్నారు. భారతములో "కరుణకలుగుమమ్మ కమలనేత్ర" (ఆది. ౮. ఆ.), "అంతయును కలేని" (అర. ౧. ఆ.) అన్న సందర్భాలలో 'కలుగు' సకర్మకంగా కట్టి శబ్దరత్నాకరకారుడు అన్వయం చెప్పఉన్నాడు. దీనికి చిన్నయ్యను పిలువనక్కరలేదు. మొదటి 'కలిగి' అన్నప్పుడు సకర్మకంగాను, 'కలదు' అన్నప్పుడు అకర్మకంగాను గుర్తించినప్పుడు చిన్నయ్య, మరి పెద్దమంది శాంతిపొందినవారవుతారు." అని వ్రాసినారు.

గాని, ఇంతమాత్రాన శాంతి కుదిరే విషయం కాదిది. ప్రాచీనాంధ్రభాషవిషయములన్నిటను చిన్నయసూరిగారి నీతిచంద్రికా బాలవ్యాకరణములున్ను, శబ్దరత్నాకరమున్ను ప్రమాణముగా పండితులందరున్ను గ్రహిస్తున్నారని గాని గ్రహించవలెనని గాని చెప్పడానికి వీలులేదు. ఈ 'కలుగు' విషయమై వ్రాయవలెనంటే ఒక పెద్దవ్యాసము వ్రాయడానికి అవకాశమున్నది. దీనిని గురించి సవిస్తరముగా వ్రాయవలెనని మా పెదతండ్రిగారు, రావుసాహెబు గిడుగు వేంకటరామమూర్తిపంతులుగారు ఆలోచించినారు గాని, ఇప్పుడు మరియొక పనిలో నిమగ్నులై ఉండడమువల్ల వ్రాయలేదు. నాకైనా తీరుబడిలేదు గాని ఈవిషయము చర్చకు వచ్చినది గనుక, దీనికి సంబంధించిన ముఖ్యవిషయములు సంగ్రహించి తెలియజేస్తున్నాను.

కలుగు ధాతువు సకర్మకము కాదని కీ. శే. వేదము వెంకటరాయశాస్త్రిలువారి మతము.

శ్రీనాథుని శృంగారనైషధమునకు తాము వ్రాసిన సర్వంకషావ్యాఖ్యలో సప్తమాశ్వాసమున తొమ్మిదవ పద్యమందున్న "పరజనంబులమీఁదఁ గరుణగలుగుము" అనే వాక్యమునకు అర్థము వ్రాస్తూ, "కరుణగలుగుము—దయగలిగియుండుము" అని వ్రాసి, "కలుగు" ధాతువు అకర్మకమా సకర్మకమా అనే విషయము చర్చించి, శాస్త్రిలువారు తమ అభిప్రాయము ఎట్లు తెలియజేసినారో చూడండి:—

" 'కరుణగలుగు'—కలుగు ధాతువునకు 'పొందు'అను నర్థమనియు ఆయర్థమున నది సకర్మమనియు తెలిపి సీతారామాచార్యులవారు 'కరుణగలుగుము' అని యుదాహరణ మొసంగినారు. అది కరుణగలిగి యుండుము' అనుటకే శబ్దపల్లవకల్పప్రయోగవిశేషమనియు ధాతువు సకర్మము కాదనియు మదీయాభిప్రాయము; వారు ఈయర్థమునకువ్యాఖ్యానమునందు చూపిన ప్రయోగము 'లేని' యనునది అస్వార్థమునకు బాలవ్యాకరణమున చెప్పినట్టిదే; సకర్మమనుచో 'వాఁడు నలువురు పుత్రులను గలిగెను', 'వానిచే ధనధాన్యములు కలుగఁబడినవి' అని యిట్టి యనిష్టప్రయోగపరంపరను సాధువుగా నంగీకరింపవలసి వచ్చును. అదియు నిష్ప్రాపస్త్యయమేని, 'సుఖంబుండు', 'నిండోలగంబుండు', 'కొలువుండు' ఇత్యాదులంబట్టి 'ఉండు' ధాతువును 'పొందు', 'చేయు' అను నర్థంబులతో సకర్మకంబుచేసి 'అతఁడు నలువురు పుత్రులనుండెను', 'వానిచే నలువురు పుత్రులు ఉండఁబడిరి' ఇత్యాది ప్రయోగములను సయితము అంగీకరింపవలసి వచ్చును: వీనియందు 'సుఖముగా', 'ఓలగంబుగా', 'కొలువుగా' అని యర్థమేని ప్రకృతవాక్యమునకు 'కరుణగా' (కలుగుము—ఉండుము) అనియే యర్థము కావచ్చును. కావున సకర్మకత్వము దీనికి సమ్మతము కాదు."

ఈ శాస్త్రిలవారి అంధ్రసాహిత్యపరిషత్తునారి యుగమువారిక సమావేశమందైన సభాధ్యక్షులయి చదివిన ఉపన్యాసములో (చూ. ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక సంపుటము ౯ సంచిక ౧, ౭—ఫుట ౭౪) ఈవిషయము ఎట్లు చర్చించినారో చూడండి:—

"I have a house" అను వాక్యమునకు తెనుఁగు చెప్పిన శిష్యబోధకుఁడు తొలుతలోనె కలుగు ధాతువును సకర్మకముగా భావించినాఁడు. 'I—నేను, a house—ఒక యింటిని, have—కలిగియున్నాను' యనెని యుపదేశము. అసంప్రదాయము సకర్మకత్వము నాటికి నేఁటికి వ్యాపించినది. అనుసరణీయమగునుండి ఎన్ని ప్రయోగములనైన యుదాహరింపవచ్చును. పాఠ్యపుస్తకములలోను సమృద్ధిగానే కలవు. మూఁడవతరగతి పాఠపుస్తకమున [Third Class Reader—Marsdens] ౨౪ వ పుట "కిటికీలను గొన్నిటినిమాత్రమే కలవై యుండును."

ఈ వాక్యము మార్స్‌డెన్ గారి మూఁడవ వాచకములో "ఆరోగ్యమార్గము; ఇంకను "అనే ౨౪ వ పాఠములోనిది. ఈవాచకము రావుబహదూర్ కం. వీరేశలింగము పంతులుగారిచేత సరిచూడఁబడినది." "సకర్మకత్వము నాటికి నేఁటికి వ్యాపించినది" అని ఇక్కడ వ్రాసినప్పుడు శాస్త్రులవారికి జ్ఞప్తియందున్నది. వీరేశలింగము పంతులవారు ఆంధ్రీకరించిన అభిజ్ఞాన శాకుంతలములోని ప్రయోగమే. "ఆంధ్రకాళిదాసుల గ్రంథములనుండి" అని చూపించిన దోషములలో శాస్త్రులవారు "గిత్తకునింగలవారై" అనే ప్రయోగము కనిపరిచి, "కలుగుధాతువు ఇట్లు సకర్మకమగుట Have ధాతువు నజ్ఞానకృత దోషము" అని వ్రాసినారు. శాస్త్రులవారి ఉపన్యాస మంతా వీరేశలింగము పంతులవారి పాండిత్యలోపమును కనఁగచుటకే ఉద్దేశింపబడినట్లు పంతులవారి పేరు చెప్పకపోయినా పంతులవారి గ్రంథములనుండి ప్రయోగములు ఎత్తి చూపించుట చేత స్పష్టమయినది.

రాఘవ పాండవీయమందలి (ఆ. ౧. ప. ౧౭) "నెలకొనియె వేంటపతి [illegible] లియుండు శిశిరనగరుచిర పరిసర మహిమంగల..." అనే పద్యములో 'మహిమన్‌గల' అనగా 'మహిమను గలిగినట్టి' అని [illegible] పెదరామన 'కలుగు' సకర్మకముగా చెప్పిన ఆగము విమర్శిస్తూ ఈ శాస్త్రిలవారే [illegible] "విమర్శ [illegible]" మనే గ్రంథములో ([illegible] పు. ౨౬) "ఇట [illegible] ఆనాకర్మకముగాను, అశాస్త్రీయముగాను కలుగు ధాతువును సకర్మకముగా అన్వయించినాడు" అని వ్రాసినారు.

కీ. శే. [illegible] వేంకటరత్నము [illegible] రచించిన ఆంధ్ర [illegible] తాము విమర్శిస్తూ ప్రకటించిన గ్రంథములో [illegible] శాస్త్రిలవా[illegible] కలుగు ధాతువు సకర్మకముగా ప్రయో[illegible] వాక్యము [illegible] విమర్శించి ఆక్షేపిస్తూ "విమ[illegible]" [illegible] (మా. ము. ౫.) ఈ [illegible] [illegible] [illegible] శాస్త్రిలవా[illegible]:—

"[illegible] గల—[illegible] ధాతు [illegible] కర్తృద్వితీయ [illegible]" (మా. [illegible] ము. ౩౭) "[illegible] గల"—[illegible] ధాతువును [illegible] [illegible]! [illegible] యొక్క [illegible]!" (మా. ము. ౧౧౯) "[illegible] గల—[illegible] ధాతు [illegible] [illegible]యు నిదా [illegible] తెలియవలెను" (మా. ము. ౧౧౭)

"[illegible] ప్రయో[illegible]—[illegible] కర్మకత్వ [illegible]" (మా. ము. [illegible] ౧) కలుగు ధాతువు [illegible] [illegible] కనబడు. [illegible] సకర్మకమైన 'కలుగు'[illegible] 'పొందు' [illegible], 'పొందు'కు, '[illegible]', '[illegible]'కు 'పొందు' [illegible] సమానార్థములుగా ఉన్నవి. '[illegible]'కు ప్రయోగము '[illegible]' క్రియ [illegible] ఉన్నవి. [illegible] "కీ[illegible] నిన్నున్" ([illegible]) [illegible] ప్రయోగము [illegible]. 'కల గు'ను [illegible] [illegible] అయినప్పటి "కీర్తికలుగును నిన్నున్" అనే ప్రయోగము కూడా సాధువవుతుంది.

ప్రాచీనాంధ్ర భాషలో సకర్మకమైన 'పొందు' [illegible] [illegible] యుక్తమై ఉన్నది:—

"[illegible] పొందదు [illegible]" ([illegible]. ఆ. ౨. ౨౩౯.)

"[illegible] సుఖముల్, [illegible], పొందవు[illegible]
[illegible]యిం

[illegible] ప్రియం[illegible], [illegible]
[illegible] సమగ్ర [illegible] కీర్తి [illegible]
[illegible] పరిణత [illegible]"

([illegible] లక్ష్మీనృసింహ [illegible] ఆ. ౨. ప. ౩౧.)

ప్రాచీనాంధ్రమందున్న ఈ వాగ్వ్యవహారము ఆధునికాంధ్రమందు లేదు. ఇప్పుడు 'నేను ఆనందమును పొందినాను' అనేకాని, 'ఆనందము నన్ను పొందినది' అని వాడుక లేదు. ఈ రెండువాక్యములలో దేనియందైనా 'పొందు'కు మారుగా "కలుగు" నిలిపి వాక్యము రచించినయెడల ఆ వాక్యము నేటి వాగ్వ్యవహారము ననుసరించి యుండునా? 'నేను ఆనందమును కలిగినాను; ఆనందము నన్ను కలిగినది' అని ఎవరును అనరుగదా! "వానికి నలుగురు పుత్త్రులు కలిగిరి" అనవచ్చును గాని; "వాడు నలుగురు పుత్త్రులం గలిగెను" అని గాని, "వానిని నలుగురు పుత్త్రులు కలిగిరి" అనిగాని అనరాదుగదా!

"కరుణ గలుగు [illegible]" అనగా 'కరుణ కలిగి ఉండుము, కరుణ గల వాని[illegible]' [illegible]. 'వాడు కరుణ గలడు' అంటే 'వాడు కరుణ గలవాడు' [illegible]. "వాడు కరుణ గలవాడు' నేను కరుణ గలవాడను" మొదలైన వాక్యములలో 'గల'కు మారుగా 'ఉన్న' [illegible]. [illegible] 'కరుణ' క[illegible]యగును గాని కర్మకాదు.

కలుగు ధాతువు సకర్మకముగా [illegible] ప్రయోగించవచ్చు నన్న వాదము [illegible], [illegible] విమర్శిస్తూ [illegible] చిన్నయసూరి గారి వాక్యము [illegible] వాక్యము [illegible] తప్పను. ఈ వాక్య[illegible] కలుగు ధాతువు [illegible] సకర్మకముగా ప్రయోగి[illegible] [illegible] కాదు. ఈ వాక్య[illegible] వ్యవహార[illegible]— ([illegible] వాగ్వ్యవ[illegible] గాని, [illegible] వాగ్వ్యవహా[illegible] గాని) [illegible]. [illegible] 'కలను' [illegible] [illegible] [illegible] క్రియ. కాల[illegible] [illegible] అన్వయము [illegible]. "గంగా [illegible] నగరముగలదు" అని [illegible] అన్వయము [illegible]. ఈ విధముగానే అన్వయము చెడిన వాక్యము [illegible] చిన్నయసూరిగారి [illegible] నుండే ఎత్తి చూపుచున్నాను.

[illegible] కొనుమని [illegible] [illegible] చెప్పిన మాటలలో నొక వాక్యము:—

"మిమ్ము [illegible] ఇచ్చుటకు పత్రములు [illegible] ప్రకటించ[illegible], [illegible] విచారణ [illegible] చేయవలెనని కోరిక గలదు."—ఇందులో పైనిచెప్పిన దోషమే కాక మరియొక దోషము [illegible] కలదు. వాక్యమందలి క్త్వార్థకక్రియకును ప్రధానక్రియకును కర్త ఒక్కడై ఉండవలెను సహజమైన వాగ్వ్యవహారము. ఇంగ్లీషుభాషలో సైతము వాగ్వ్యవహారము ఈరీతిగానే ఉంటుంది. "Having heard that the train arrived, my car was sent to the Railway station" అంటే వాక్యము దుష్టమవుతుంది.

పైని చూపించిన చిన్నయసూరిగారి వాక్యములో క్త్వార్థకక్రియకు కర్త 'నేను' (లోపించినది); ప్రధానక్రియకు కర్త "కోరిక"; గనుక అన్వయశుద్ధి చెడినది.

"చెట్టుపడి నలుగురు చచ్చిరి" వంటి వాక్యములు వాగ్వ్యవహారమందు లేకపోలేదు. ఇందులో 'పడి' అనే క్త్వార్థకమునకు 'పడుటచేత' అని అర్థము. చిన్నయసూరిగారి వాక్యములోని 'విని'కి సైతము 'వినుటచేత' అని అర్థము చెప్పి వారి వాక్యము నిర్దుష్టమనరాదా అని కొందరు ప్రశ్నించవచ్చును. గాని, రెండు వాక్యములున్ను సమానమైన అన్వయముగలవి కావు. 'కలదు' అనే క్రియ భూతభవిష్యద్వర్తమానకాలవివక్షగాని కార్యకారణవివక్షగాని లేని కేవల తద్ధర్మార్థకక్రియ. చిన్నయసూరిగారి వాక్యములో ఉన్న 'విని' హేతువున్ను మాత్రమేకాక కాలమును సైతము సూచిస్తున్నది; గనుక, దానికిన్ని 'కలదు' అనే క్రియకున్ను అన్వయము పొసగదు.

పైని చెప్పిన చిన్నయసూరిగారి వాక్యములు ఇంపుగాను నిర్దుష్టముగాను ఉన్నవంటే, ఈక్రిందివాక్యములు సైతము నిర్దుష్టమైనవని చెప్పవలసివస్తుంది.

"గంగా తీరమున పాటలీపుత్రమను నగరము సకలసంపదలం గలిగి కలదు." (...పొంది కలదు.)

"కాశిలో జ్ఞానముంగలిగి రామేశ్వరములో ఒక యోగికలడు" (...పొంది కలడు)

"వానికి కుమారుడు విశాలనేత్రములం గలిగి కలడు"

"వాడు ఒక కుమారుని ఒక కొమార్తెను గలిగి కలడు"

"నేను తోటలోని పండ్లనుజూచి. ఆ పండ్లను దినవలెనను కోరిక నాకు గలదు."

"నేనొక పుస్తకముం గొని దానిని చదువవలెనను కోరికగలదు."

పైని చూపించిన చిన్నయసూరిగారి వాక్యములో అన్వయశుద్ధి చెడినందున వినోదినీ పత్రికా సంపాదకుల ఆక్షేపమై ఉండును. ఆ ఆక్షేపము సరియైనదని నా అభిప్రాయము.

స్టార్ కంబైన్సువారి హరిశ్చంద్రటాకీ

ప్రజ, చాలా రోజులనుంచి యెదురు చూస్తూ వున్న టాకీ యిది. పౌరాణిక గాథలలో హరిశ్చంద్రోపాఖ్యానానికి గల [illegible] దేనికీ లేదు. పైగా, యీ ఫిలిములోని [illegible] ఫిలిము [illegible]. సింహం, గుర్రు మాటలూ మాదిరి రాగా, హరిశ్చంద్రవేషధారి, జంకి పారిపోకుండా కట్టుదూసి యెదిరించి [illegible] తరిమివేశా డనీ, అడవి తగులబడిపోవడం దృశ్యాలు చూపించడానికి చాలా డబ్బు ఖర్చుపెట్టా రనీ, యెంతేనా శ్రమపడ్డా రనీ, పత్రికలలో వార్తల మీద వార్తలు ప్రకటించబడిన తరువాత యిది జనానికందరికీ [illegible] చేరింది.

కాని, తీరా చూస్తే యేమీ లేదు. ఇదివరకు వచ్చిన తెనుగుటాకీలలో దేనికంటేనూ యిది శ్రేష్ఠంగా లేదు. పైగా యిందులో అనేకదోషా లున్నాయి.

ఈ ఫిలిము తయారుచేసిన డైరెక్టరు, డబ్బువచ్చే మార్గాలు తొక్కడానికీ చాలా సమర్థుడై వుంటాడు. ఏమీ సందేహం లేదు; కాని కళాజ్ఞానం, పెద్దాపిన్నా తారతమ్యం—రామరామా! ఇలాంటివి ఆయన కేమీ తెలిసినట్టు లేదు.

ఆఫిలిములోని కొన్ని దారుణదోషా లివి.

౧ అంతఃపురంలో, చంద్రమతి, హరిశ్చంద్రుని కాళ్ళదగ్గిర కూచుని, అదివరకే ప్రారంభించి వున్న పాట పాడుతోంది. బయట యేదో గోల వినపడింది. "ఏమి" టని హరిశ్చంద్రుడు వులిక్కిపడుతూవుండగా గభీమని సత్యకీర్తి లోపలికి వచ్చాడు. ఒక కబురు లేదు. ఒక సెలవు లేదు. అతని రాక దాసీ లేనా సొంతంగా రాజు కెందుకు చెప్పారు కారో? అసలు వాళ్లు మంత్రిని లోపలి కెలా విడిచిపెట్టారో? నాగరాజారావుగా రేనా యీ అమర్యాదపని కెలా సిద్ధపడ్డారో?

౨ [illegible] రాజు, సభలో, [illegible] ఆలోచిస్తున్నాడు. మాలెతలు వచ్చారు. వాళ్లలో వొక తెకి తెనుగు రాదు. తెనుగు తెలిసిన మాలెత మాట్లాడితే [illegible] వెనక నుంచి [illegible]. తెనుగురాని మాలెత, [illegible], ఏదో నృత్యం చేసింది. కాని [illegible] తెనుగుమాలెత కూడా సిద్ధం. ఆమాలెత [illegible] వదినే, వొక కౌగిలింత యివ్వవలసిం దని కోరగా. [illegible] తీపంటువులాగి వాళ్ళని గదుముతూ కొట్టాగా యేరారు. చివరకి సైనికులే వాళ్ళని గెంటుకు పోయారు గదా, మంత్రి అలాంటి చిలిపిచేష్టలు చెయ్యడాని కెందుకు పూనుకున్నాడో?

౩ ఆ సందర్భంలోనే రాజు వొక దిమ్మమీద కూచునివుండగా మంత్రి వెనక వేపున అరుగుమీద వొక కాలు వేసుకుని నుంచున్నాడు. మంత్రి, అక్కడున్నవాడు హరిశ్చంద్రుడని కాక అద్దంకి గాడు అని నిర్లక్ష్యంగా నిల్చున్నాడు. అతను మెడకి తన చేతులు మెట్టి పక్కని కూచున్నాడు కాదు సయమే.

౪. అడవి అంటుకుంది. చంద్రమతీ, హరిశ్చంద్రుడూ లోహితుడూ వేసిన గంతులు చూస్తే ఔచిత్యం అనేది అవసరం లేదని నిశ్చయించుకున్నట్టున్నది. నక్షత్రకుడు సరేసరి కోతికంటే అన్యాయంగా ప్రవర్తించాడు. పరుగులెత్తి పరుగులెత్తి చివర కందరూ వొక చెక్కనిలో నీటిలో కలుసుకున్నారు. అయితే: అడవి యెందు కంటుకుంది? అగ్ని చివరి కేమయిపోయింది! తగులబడుతూవున్న చోటినుంచి వారు తప్పించుకుని బయటపడ్డారా? యిందుకోసం పేర్చి ఒడ్డ యెండుకట్టెలు మండిపోయి నుసి అయిపోవడంవల్ల అగ్ని దానంతట అదే చల్లబడిపోయిందా?

౫. గుర్రు మంటూ వొక సింహం హరిశ్చంద్రునివేపుకి వురికింది. హరిశ్చంద్రుడు కత్తి విడిచిపెట్టలేదు. అంతవరకూ నిజమే: కాని వొక్కదూకున వెనక్కి పారిపోయాడు. ఆంధ్రపత్రికలోనివార్త చూసి యీఘట్టంకోసం కనిపెట్టుకునివున్నవారంతా యేమనాలో అది అన్నారు. ఏమీ తగవాయి వుండలేదు.

౬. చంద్రమతీ, లోహితుడూ, నక్షత్రకుడూ నిద్రపోతున్నారు. ఏవో గాండ్రింపులు వినవచ్చాయి. హరిశ్చంద్రుడు లేచివెళ్లాడు. చంద్రమతీ, లోహితుడూ, నక్షత్రకుడూ వున్నభాగం మసకబడి పోయింది. తరవాత వొక భూతం వచ్చింది. ఒడ్డూ, పొడుగూ, వేషమూ, కంఠమూ భూతానికి తగినట్టే వున్నాయి. భూతానికి యిరవై మూడు గజాలదూరంలో, కొంచెం కిందుగా హరిశ్చంద్రుడు నుంచున్నాడు. [illegible] భూతమూ, [illegible] రాజూ కత్తులు తిప్పారు. ఒకరికత్తి వొకరికి గాని, ఎవరికత్తి వారికి గాని తగలలేదు; కాని భూతం మాత్రం నిగ్గోలుపెడుతూ నిద్ర వచ్చి పడుకున్నట్టు నేలమీద వాలింది. వెంటనే [illegible] భూతం వచ్చి అలాగే చేసింది. ఈభాగోతం యెందుకూ ?

౭. [illegible] హరిశ్చంద్రుడు తనవాళ్లతో మహారాష్ట్రదేశం లోని వొక పల్లెటూరి చెరువుగట్టుకి చేరాడు. [illegible] ఆచెరువు [illegible] సాయంకాలం [illegible] కాళ్లు కడుక్కున్నారు. [illegible] తోటీ, [illegible] చెయ్యటం లేదు. [illegible] చేశాటప్పుడు చెరువులో [illegible] నక్షత్రకుని కాళ్లదగ్గరే [illegible] వున్నాయి. [illegible] వొక్కసన్నా [illegible] చెయ్యలేదు: కాని హరిశ్చంద్రుడు, [illegible] చెయ్యనక్కర్లే" అన్నాడు. [illegible] కి. కాని విశ్వేశ్వరుడు [illegible] లేదు.

౮. కాలకౌశికుడు [illegible] నిద్రిస్తూ వున్న కలహకంఠి లేచి, "[illegible]" అంటూ ముందుకు వచ్చి [illegible] లాగా వుండేనిద్దాం. అది [illegible] కాలమా [illegible] ? [illegible] కాల మయితే కలహకంఠి [illegible] చెయ్యకుండా [illegible] కుండున్న దనాలి. [illegible] అయితే: కలహకంఠి భోజనం చేసి పడుకుని, ఫలహారం [illegible] కాలకౌశికుడు దేవతా ర్చన చేస్తున్నాడనాలి. ఎటుయినా [illegible] మే. కాని డైరక్టరుకి ఇదేమీ తోచలేదు.

౯. [illegible] బాహువు కల్లుకుండ [illegible] పెట్టుకుని పాడుకుంటూ వచ్చాడు. వెయ్యి [illegible] యిచ్చి హరిశ్చంద్రుని కొన్నవాడతను. అంతటి ఐశ్వర్యవంతుడు స్వయంగా కల్లుకుండ తెచ్చుకోవలసిందేనా ?

౧౦. హరిశ్చంద్రుడు చంద్రమతిని నరకబోతున్నాడు, విశ్వామిత్రుడు వచ్చి "రాజా! నేనే వోడిపోయాను. గెలుపు నీదే. నీభార్యను నరకవద్దు" అన్నాడు. నేనే వోడిపోయానంటే? హరిశ్చంద్రుడికీ, విశ్వామిత్రుడికీ యేమీ పందేలు జరగలేదే ?

౧౧. ఈశ్వరుడు సాక్షాత్కరించాడు. "నీసత్యసంధతకు మెచ్చాను. నీభార్యను నరుకొక్కవ"ద్దన్నాడు. కాశీరాజపుత్రుణ్ణి మళ్లీ బతికించకుండా చంద్రమతికి శిక్ష యెలా తప్పించగలడూ యీశ్వరుడయితే మాత్రం? ఈశ్వరుడు లెమ్మనగా లోహితుడు లేచి తల్లికీ తండ్రికీ, ఈశ్వరుడికీ నమస్కరించాడు. మంగళసూత్రం సంగతి వచ్చేదాకా చంద్రమతి గుర్తించలేని హరిశ్చంద్రుణ్ణి లేచీలేవడంతోటే లోహితు డెలా గుర్తించాడూ ?

మొత్తంమీద ఫిలిమంతా యిలాగే అవకతవకలుగా వుంది; కాని ప్రజ విరుచుకు పడిపోతోంది.

ప్రజకీ కళ అక్కరలేదు. డైరక్టరుకీ కళ అక్కరలేదు. నటులకూ కళ అక్కరలేదు. ఇక ఆంధ్రజాతా? అది మేలుకునివుంటే కాదూ! —చూసినవాడు

గ్రంథస్వీకారము

ఆంధ్రదశరూపకము

గ్రంథకర్త ఆంధ్రవిశ్వకళాపరిషత్కళాశాలలో సంస్కృతాంధ్రపండితులుగా వున్న [illegible] సూర్యనారాయణశాస్త్రిగారు. ప్రకాశకులు మద్రాసు, వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండుసన్సువారు. పేజీలు ౧౬+౧౨౫. వెల ౧-౮-౦. ఇది రెండో కూర్పు.

[illegible] దశరూపకానికి ఇది తెనుగుసేత. సూత్రాత్మకంగా వుంది. వార్తికమూ, ఉదాహరణలూ వున్నాయి.

ఆంధ్రపండితులూ, కవులూ ముఖ్యంగా నాటకరచయితలూ చదివితీరవలసిన గ్రంథమిది. [illegible] కాలాలను బట్టి నాటకాల ప్రాశస్త్యం తెలుసుకోవడం చాలా అవసరం.

అధునికాంధ్రవాఙ్మయానికి ఇదొక గొప్ప అలంకారం.

అయితే; శైలి సులభంగానూ, వార్తికం యింకా విపులంగానూ వుంటే చాలా బాగుండేది. మూడో కూర్పులోనైనా, శాస్త్రిలవారు, [illegible] చేసుకునేవారి కుపయోగకరంగా వుండేటట్లు సంస్కరిస్తారని నమ్ముతున్నాము.

విరాళాలు

ఏలేశ్వరపు కృష్ణమూర్తిగారు బి. ఏ. బి. ఎల్. అడ్వకేటు వెల్లూరు ౫-౦-౦

విశేషచందాలిచ్చి ప్రబుద్ధాంధ్రను సత్కరించినవారు

౧ పోట్నూరి స్వామిబాబుగారు లాండులార్డు నరసన్నపేట 3-౦-౦

౨ మోచర్ల సీతారామయ్యపంతులుగారు బి. ఏ. బి. ఎల్. వకీలు బరంపురం ౨-౦-౦

3 ఒక పండితమిత్రుడు బరంపురం ౨-౦-౦

౪ డాక్టరు ములుపూరి రంగయ్యచౌదరిగారు ఏలూరు ౨-౮-౦

శ్రీ చిలుకూరి వీరభద్రరాయ జయంతి

ఏ ఆడావిడీ లేకుండా, ఏ గడబిడా చెయ్యకుండా, విఘ్నాలు చుట్టుకుంటే లొంగిపోకుండా, ప్రతిఘటనలు ముట్టడిస్తే జంకిపోకుండా, మెప్పులకూ గొప్పలకూ కొంగు చాపకుండా, ఆర్థిక సంబంధమైన దృష్టి లేనేలేకుండా, ఆంధ్రజాతికి బలమైన పునాది వుందని విస్పష్టంచేసి చూపించడం రూపంగా తమ విధిని చక్కగా నిర్వహించుకున్న శ్రీ చిలుకూరి వీరభద్రరావు పంతులుగారికి, యావదాంధ్రులపక్షంగా జయంత్యుత్సవం చెయ్యడానికీ, తదంగంగా వారిపేర జయంతీసంపుటం ప్రకటించడానికీ, పర్సుతోటీ దుశ్శాలువులు మొదలయిన కానుకలతోటీ వారిని సత్కరించడానికీ మేము పూనుకున్నాము.

నిజానికిది యిదివరకే జరిగివుండవలసింది: అయితే: ఆలస్యం అయినా చెడిపోయిందేమీ లేదు. పైగా యిది యిప్పటిదాకా జరగని పోయినందువల్లనే వొక విశేషంకూడా యేర్పడింది. అదేమిటంటే!

ఆంధ్రత్వాన్ని స్పష్టపరచుకోవాలనే ఆవేదన మనలో మళ్లీ యిప్పుడిప్పుడే పొటమరిస్తోంది. దానికి మూలాధారమైన వస్తు— యితరుల అభ్యుదయానికి పెట్టుబడిగా వినియోగపడుతూవున్న మన శక్తియుక్తులు వాళ్లే యిప్పుడు ఆంధ్రత్వాభిముఖాలవుతున్నాయి. ఆంధ్రుల చరిత్రలో యిది వొక గొప్పఘట్టం. దీనికి శ్రీ వీరభద్రరాయజయంతి అంకురార్పణగా—దీక్షాస్వీకారంగా—సంకల్పంగా—సంబంధంగా యేర్పడుతుంది.

మనలో శ్రీ వీరభద్రరావు పంతులుగారిని యెరిగినవారూ, చదివినవారూ, వారి అపారపరిశ్రమనుగురించి తెలుసుకొనవారూ లేనివారు మనుష్యులలో లేరు. కనుక వారిని సత్కరించ దలచుకున్నామని మాత్రమే తప్ప సత్కారం చెయ్యవలసివుందని మేం మొరపెట్టి చెప్పవలసిన పనిలేదు.

చరిత్రచతురాననులైన శ్రీ వీరభద్రరావుపంతులుగారి పేర ప్రకటించబడే యీసంపుటంలో, మనదేశచరిత్రలోనూ, మనభాషావాఙ్మయాలచరిత్రలలోనూ యేర్పడిన వ్యాసఘట్టాలను సమన్వయపరిచే పరిశోధకవ్యాసాలే (రచయితలయిష్టానుసారం వ్యావహారికంలోనూ గ్రాంథికంలోనూ కూడా) వుంటాయి. పండితులకూ, చరిత్రపరిశోధకులకూ యిది వొక ఆధారంగా వుండేటంత చక్కగా ప్రకటించాలని మేము సిద్ధపరుచుకున్నాము. ఇది మూడువందల పేజీలకు తక్కువ వుండకూడదనికూడా మేము నిశ్చయ పరుచుకున్నాము.

ఈసంపుటం సర్వాంగసుందరంగా తయారుకావడానికీ, సత్కారంకూడా గొప్పగాజరగడానికీ అవసరమయ్యే ధనము ఆంధ్రసోదరీ సోదరులు అత్యుత్సాహంతో అతిశీఘ్రంగానే సమకూరుస్తారని మేము నమ్ముకుని వున్నాము.

ఈ మహోత్సవం, రాజమహేంద్రవరంలో, వైశాఖమాసంలో జరిగించాలని మావూహ.

ఈమహోత్సవ నిర్వహణానికి, దేశీయులు ఈక్రింది తరగతులలో ధనసహాయం చేస్తారని మే మెదురుచూస్తున్నాము.

ప్రధానపోషకులు	...	౧౧౬-౦-౦
రాజపోషకులు	...	౫౦-౦-౦
పోషకులు	...	౨౫-౦-౦
అభిమానులు	...	౧౧-౦-౦
గ్రాహకులు	...	౫-౦-౦

ఈ తరగతులలో చేరినవారిని సన్మానకర్తలుగా ప్రకటిస్తూ వారికి సంపుటం అందజేస్తాము.

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి,
ప్రబుద్ధాంధ్ర సంపాదకుడు కార్యకర్త,
భావరాజు వేంకటకృష్ణారావు
బి. ఏ., బి. ఎల్., వకీలు, సంపాదకుడు
ఇన్నీసుపేట, రాజమండ్రి

* * * * * *

ప్రబుద్ధాంధ్ర ఈ ప్రయత్నానికి తన ఆమోదం యిలా ప్రకటిస్తోంది.

“ఈ సంచికలో సంపాదకీయలో సంపాదకుల ప్రకటితమైయున్న ప్రకటనయును మా పాఠకులు చూచియే యుందురు. శ్రీ వీరభద్రరావు పంతులుగారి కీర్తి మహత్తర మింతకాలమునకు జరిగియుండవలసినది. ఇప్పటికైనను మంచిదే. ఈ కార్యము నిర్వహించుటకు పూనుకొన్న శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిని, శ్రీ భావరాజు వేంకటకృష్ణారావుగారిని మేము ప్రశంసించుచున్నాము. పత్రికా సంపాదకులుగను నవలా రచయితలుగను చరిత్రకర్తలుగను శ్రీ వీరభద్రరావు పంతులుగారు చాల ఖ్యాతి పొందియున్నారు. ఇంతవరకు వారు వ్రాసిన ఆంధ్రుల చరిత్ర యొక్కటియే మనకు ఆధారముగనున్నది. అది అసమగ్రమైనదియు ప్రమాదభూయిష్ఠమైనదియు కొందరు విమర్శకులు అనుచున్నను దాని విలువ యించుకయు తగ్గిపోయియుండలేదు. ఇటీవల పది సంవత్సరములలో ఆంధ్రప్రముఖులు శ్రీ పంతులుగారిచేత ఆయాంధ్రులచరిత్రయును సంస్కరింపించి మరిరెండు సంపుటాలుగా వ్రాయించి ప్రకటింపజేయాలని కొందరు తలపోయుచున్నారు గాని అదియిప్పుడే జరుగలేదు. అయితే యింతకాలమునకు శ్రీ వీరభద్రరావుగారి షష్ట్యబ్దపూర్తి సందర్భమున జయంతి సంపుటము స్వయముగ ప్రకటింపదలచి యత్నము చేయుచున్నారు. ఆంధ్రసోదరులందరును ఈసంపుటమును స్వీకరించి పంతులుగారిని ప్రోత్సహించుటయేకాక వారిని గొప్పగా సన్మానింపబూనిన శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి భావరాజు వేంకటకృష్ణారావుగార్లను స్వహస్తపరహస్తములతో ధనసాహాయ్యముచేసి ఈసన్మానము చక్కగను వైభవముగను జరుగునట్లు తోడ్పడగోరుచున్నాము. ఇట్టి సన్మానమునకు శ్రీ వీరభద్రరావుపంతులుగారు పూర్తిగా తగినవారు. ఈవిషయమున యెవరికిని భిన్నాభిప్రాయములుండవని నమ్ముచు మేమును హృదయపూర్వకముగా మా ఆమోదమును ప్రకటించుచున్నాము.”

వ్యాఖ్యానములు

కొత్త సంవత్సరం

ఈ సంచికతో ప్రబుద్ధాంధ్రకు కొత్త సంవత్సరం ప్రారంభం అయింది.

మళ్లీ ప్రారంభించాక, యీ పత్రిక, యిప్పటికి నిర్విఘ్నంగానూ నిరాఘాటంగానూ రెండేళ్లు ప్రవర్తించింది.

ప్రబుద్ధాంధ్ర ఆవశ్యకాన్ని జాతి పూర్తిగా గుర్తించింది.

ఆంధ్రత్వాన్ని వృద్ధిపరుచుకోవాలి అనే ఆవేశం మనలో మళ్లీ యిప్పుడిప్పుడే పొటమరిస్తోంది. నలుమూలలా చెదరిపోయి వున్న— ఇతర్ల అభ్యుదయానికి వినియోగపడుతూ వున్న మన శక్తియుక్తులన్నీ మళ్లీ అంతర్ముఖాలవుతున్నాయి.

మనకు ఆంధ్రత్వం మూలాన భారతీయత్వం [illegible]. మనలో ఆంధ్రజాతీయత సమృద్ధిగా ఏర్పడినప్పుడే భారతజాతీయత స్ఫుటంగా [illegible] అవుతుంది.

ఆంధ్రత్వం ఎక్కువైతే [illegible] భారతీయత్వం [illegible] అనే సంశయం తగదు.

అసలు, భిన్న ప్రాంతాల జాతులన్నీ వొకటిగా కూడినప్పుడే భారతీయత మూర్తీభవించి అవుతుంది. ప్రత్యేకంగా భారతీయత స్వయంభువు కానే కాదు.

ప్రబుద్ధాంధ్ర విశ్వాసం యిదే. దీనికి ప్రాతికూల్యం వస్తే ప్రబుద్ధాంధ్ర ప్రతిఘటిస్తుంది. దీనికి పోటీ రానంతవరకూ భారతజాతీయత విషయంలో ప్రబుద్ధాంధ్రకేమీ పేచీ లేదు.

మనం వొక పూలదండ గుచ్చాలంటే, సమంగా వికసించిన పూవులనే సమకూర్చుకుంటాము. గిడ్డపువ్వులను విసరిపారేస్తాము. అలాగే భారతజాతీయత సర్వాంగసుందరంగా వుండాలంటే, ప్రాంతీయజాతులు సమంగా వికసించినప్పుడే అది సాధ్యపడుతుంది.

ఇప్పుడు భారతజాతీయతలో ఆంధ్రజాతికి స్థలం లేదు. కారణం, ఎక్కువగా, ఆంధ్రుని అలసభావం. తక్కిన భాగం ఇతర్ల స్వార్థపరత్వం.

అలసభావం అంటే ఆత్మప్రత్యయం లేకపోవడమే. అది లేనందుకు కిప్పటికీ ఆంధ్రునకు విచారం లేదు. పైగా అది అక్కర లేదనీ, అది అపాయకరమనీ నిశ్చయం కూడాను.

ఇంచేతే ఆత్మాభిమానం గిట్టకట్టిన యితర్లు అందరియెదటా ఆంధ్రుడు అనుచరుడుగా—భృత్యుడుగా వంగివంగి సలాములు చేస్తూ పక్కపక్కగా ఓసరిల్లి పోతున్నాడు.

ఇది మనకు సిగ్గులచేటు.

మనజాతి నేటిది కాదు.

మనజాతికి దృఢమైన పునాది వుంది. గొప్ప పూర్వచరిత్ర వుంది. మహోన్నతమైన నాగరకత వుంది.

ప్రపంచంలో ఆంధ్రజాతి లేకపోయినట్లయితే భారతజాతికి ఇంత ఔజ్జ్వల్యమే లేకపోయివుండును.

ఇప్పుడు కూడా భారతజాతీయతకు ఆంధ్రజాతీయత అంత ప్రధానం కావాలి.

ప్రబుద్ధాంధ్ర ప్రాప్యం యిదీ.

ఇందుకోసమే, ప్రబుద్ధాంధ్ర హిందీ దురాక్రమణాన్ని ప్రతిఘటిస్తోంది. ఇందుకోసమే, ప్రబుద్ధాంధ్ర, కాంగ్రెసుకంటే మనకు ఆంధ్రమహాసభే చాలా ముఖ్యం అంటోంది.

దేశీయులు ఈ రెండేళ్లూ ప్రబుద్ధాంధ్రను పోషించారు: కాని ఆపోషణం చాలలేదు. నష్టమున్నూ చాలా వచ్చింది. ఆయాసం వచ్చింది. ఆ నష్టాన్ని [illegible] శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారు, [illegible] మనస్సున్న మాదేటి సన్యాసయ్యగారున్నూ [illegible] పోతే ప్రబుద్ధాంధ్ర యింతవరకూ ప్రకటితం కాకపోయివుండును.

ఇంకా [illegible] చందాలూ విరాళాలూ యిచ్చి మాకు సాయం చేసినవారికి [illegible]. ఈ కొత్త సంవత్సరం [illegible] మళ్లీ చేయూత యిచ్చారు. ఆదాయం [illegible].

[illegible] మళ్లీ [illegible]రనీ, కొత్తవారు కూడా [illegible] ప్రబుద్ధాంధ్ర పోషణకు పూనుకుంటారనీ లక్ష్మణస్వామినాయుడుగారూ, మాదేటి సన్యాసయ్య అందు[illegible], యథాపూర్వంగానే మళ్లీ ఆదుకుంటారనీ ఆశిస్తున్నాము.

వావిళ్ళవారు ఆంధ్రులా ?

ప్రజామిత్రపత్రికలో (౨౯-౧౨-౩౧) శివనాగశిరోమణిగారిలా రాశారు.

“అసలు ఇంతకా ఎందుకు, రెండుకోట్ల దిబ్బ లక్షల ఆంధ్రులకు పుస్తకాలు ప్రకటించడానికి ఒక్క తెనుగువాడి దుకాణం లేదు. ఈ విషయం ఏ తెనుగువాడయినా ఎప్పుడయినా గమనించాడా ! ఇంత తెలుగుదేశానికి, ఇందుమంది తెలుగువాళ్లకూ పుస్తకప్రకాశకులు వావిళ్ళ రామశాస్త్రులూ [illegible]. ఆ ఒక్కరూ తెనుగువారు కారు, అచ్చమయిన తమిళులు అని “భారతి” పత్రిక ౧౯౩౦ వ సంవత్సరం డిసెంబరు సంచికలో సంపాదకుడు వ్రాశాడు”

భారతి సంపాదకులు ఇలా రాశారు.

“విలుప్తము కానున్న ఆంధ్రుల వాఙ్మయసంపదను ఇట్లు కాపాడుచున్న వావిళ్ళవారు ఆంధ్రులు కారు; ద్రావిడులు. వారు మాటా

దునది అరవము. వారు వ్యవహారమునకు మాత్ర మాంధ్రము నుపయోగింతురు. వారు ఆంధ్రుల వాఙ్మయమునకు చిరంజీవితను కల్పించిన మహోదారులు. ఆంధ్రుల నంటబెట్టుకొనియున్న పరాశ్రయదోషమునకు ఇదియు నొక గొప్ప నిదర్శనము"

వావిళ్ళవారూ, నేలటూరివారూ, వేదంవారూ, చదలవాడవారూ, దండిగుంటవారూ, పురాణంవారూ (ఈయింటిపేరు వెల్నాటివారిలో కూడా వుంది) అల్లాడివారూ మామిడివారూ—ఈ మొదలయినవారు పుదూరుద్రావిడులు.

పుదూరుద్రావిడుల సంఖ్య వేలమీద మాత్రమే వుంది.

అంత చిన్న తెగవారిని ఆంధ్రు లని చెప్పకపోతే ఆంధ్రజాతికి వచ్చిన నష్ట మేమీ లేదు.

కాని వారందరూ ఆంధ్రులు. ఏమీ సందేహం లేదు.

వారు ఆంధ్రుల మని చెప్పుకుంటున్నారు. ఆంధ్రుల మని గర్విస్తున్నారు.

పైగా, అరవలు పుదూరువారిని ఆంధ్రులుగానే పరిగణిస్తున్నారు.

నెల్లూరు మొదలు మద్రాసునగరం వరకూ వున్న పట్నాలలో ఆంధ్రభాషకు పట్టుగొమ్మలై నిలిచినవారిలో అధిక సంఖ్యాకులు పుదూరువారు.

తెనుగులో మొదట పంచాంగం ప్రారంభించినవారు చదలవాడ సీతారామశాస్త్రిగారు. మాక్మిలన్ కంపెనీవారు ప్రకటిస్తూ వున్న మార్స్డన్ దొరగారి వాచకాలను తెనుగులోకి మార్చినవారున్నూ సీతారామశాస్త్రిగారే. నిఘంటు శోధకులుగారు తమ పేరు మాత్రమే యిచ్చారు; గాని తెలిసినది లేదు. శబ్దరత్నాకరం తయారు చేసినవారు చదలవాడ సీతారామశాస్త్రిగారే గాని బహుజనపల్లి సీతారామాచార్యులుగారు కారు. ఆచార్యులుగారు శాస్త్రిగారికి అసిస్టెంటుగా వుండేవారు. శాస్త్రిగారు, పని చేసినంతసేపూ చేసి ఇంటికి వెళ్ళిపోయేటప్పుడు శబ్దరత్నాకరమును ఆఫీసులోనే డెస్కుపెట్టెలో వుంచేవారు. అది పూర్తి అయిన కొద్దిరోజులకు, వారు, హఠాత్తుగా కాలంచేశారు.

సీతారామాచార్యులుగారు ప్రూఫులు చాలా చక్కగా దిద్దేవారు. వారు తాతపల్లి ముతాదారు శేషగిరి శాస్త్రులవారికి ప్రూఫురీడరుగా వుండేవారు.

చదలవాడ సీతారామశాస్త్రిగారి జీవితం అంతా ఆంధ్రభాషాసేవలోనే గడిచింది. అరవంలో వారేమీ పని చెయ్యలేదు. చదలవాడ సుందరరామశాస్త్రిగారూ, దండిగుంట సూర్యనారాయణశాస్త్రిగారూ, పురాణం హయగ్రీవశాస్త్రిగారూ మొదలయినవారు కూడా తమ జీవితాలను ఆంధ్రభాషాసేవలోనే వినియోగించారు; గాని అరవంలో కించిత్తయినా పని చెయ్యలేదు.

వేదం వేంకటరాయశాస్త్రిగారి వైదుష్యం అంతా ఆంధ్రభాషకే వినియోగపడింది. వావిళ్ల రామస్వామిశాస్త్రులవారి శక్తియుక్తులన్నీ ఆంధ్రవాఙ్మయచిరంజీవితకే వినియోగపడ్డాయి. వారు కూడా అరవం కేసి చూడనే లేదు.

అరవబ్రాహ్మలు అనేకమంది తెనుగుదేశంలో స్థిరపడ్డారు. వారిలో మొదట వచ్చినవారు కోనసీమద్రావిడులూ ఆరామద్రావిడులూనూ. వీరిద్దరూ అరవం పూర్తిగా మరచిపోయారు. శుద్ధాంధ్రులుగానే వ్యవహరించుకుంటున్నారు. అయితే: ఆరామద్రావిడులు తెనుగు ఆచారాలూ, సంప్రదాయాలూ పూర్తిగా అవలంబించి వున్నారు; గాని కోనసీమద్రావిడులు కర్మకలాపంవిషయంలో ద్రావిడసంప్రదాయమే అవలంబిస్తున్నారు.

తరవాత తెనుగుదేశానికి వచ్చిన అరవబ్రాహ్మలే తుమ్మగుంట ద్రావిడులు. వీరుకూడా అరవం పూర్తిగా మరచిపోయారు. భారతి సంపాదకులు ఈ తెగకు చెందినవారే. వీరిని కూడా సర్కారుల ఆంధ్రయువకులు చాలామంది అరవవారనే చెబుతూవుంటారు.

పుదూరుద్రావిళ్లని వ్యవహరించబడుతూ వున్నవారు యిటీవల తెనుగుదేశానికి వచ్చిన అరవబ్రాహ్మలు. వారు వచ్చి యెంతో కాలం కాకపోవడంవల్ల, అరవదేశంతో అనుకునివున్న నెల్లూరుజిల్లాలో స్థిరపడివుండడంవల్ల వారిలో ఇంటో అరవం మాట్లాడుకోవడం అక్కడక్కడ వుంది. మద్రాసు నగరంలో లేకుండా నెల్లూరుజిల్లాలోనే వుంటూవున్న పుదూరుద్రావిడులు నెల్లూరుజిల్లా ఆంధ్రులలాగే శుద్ధాంధ్రులుగా వున్నారు. వారిలో చాలామంది అరవం మరచిపోయారు.

వేదం వేంకటరాయశాస్త్రిగారికి తెలుగు, అరవం, సంస్కృతం, ఇంగ్లీషుభాషలలో సమానమైన పాండిత్యం వుంది. అయినా వారు పరిశ్రమ అంతా తెనుగులోనే చేశారు. తమ శక్తి అంతా తెనుగు భాషకే ధారపోశారు. అరవం అంటే వారికి చాలా చిరాకుగా వుండేది.

వావిళ్లవారు పుస్తకవ్యాపారం చేస్తున్నారు. రామస్వామిశాస్త్రిగారు తెనుగుభాషకు చాలా సేవ చేశారు. వారు గొప్ప ఆంధ్రపండితులు. అనేకాంధ్రగ్రంథాలకు టీకలు వ్రాశారు. ఆంధ్రగ్రంథ ప్రకటన మొదట ప్రారంభించిన వారే. తెనుగుపిల్లలకు 'ఇంగ్లీషుబాడీ' అని పిలవబడే చిన్న అక్షరాలను (ఈ వ్యాసం కూర్చబడ్డ అక్షరాలను) తయారు చేయించినవారు, రామస్వామిశాస్త్రులవారే. నేటికీ వారి సంస్థ తెనుగుసంస్థలలో అద్వితీయంగా వుంది. అరవానికీ, తెనుగుకీ కూడా యిప్పటికీ మద్రాసే వర్తకస్థానంగా వుంది. ఇలాంటి సందర్భంలో వావిళ్లవారు తెనుగువాఙ్మయ ప్రకటనకు మాత్రమే యెందుకు పూనుకోవలసి వచ్చింది! తెనుగు పుస్తకాలతో పాటు, వారు, అరవ పుస్తకాలు కూడా ఎందుకు ప్రకటించడం లేదూ?

పోనీ, ఆంధ్రులు రెండుకోట్ల డెబ్భైలక్ష లున్నారు కదా, వారిలో నొక్కరైనా ఆంధ్రగ్రంథప్రకటన కెందుకు పూనుకున్నారు కారూ? ప్రారంభం చేసి కొంతవరకూ సాగించిన వేమూరివారు ఎందుకు చాలించుకున్నారూ?

వాళ్లవారు 'త్రిలింగ' అనే పేరితో ఆంధ్రములోనూ, 'ఫెడరేటెడ్ ఇండియా' అనే పేరితో ఇంగ్లీషులోనూ మాత్రమే వారపత్రికలు నడుపుతున్నారు. అరవపత్రికలకు ప్రచారం అధికంగా వుండడమూ, లాభం కూడా వస్తూవుండడమూ తెలిసివుండినీ్న వారు, అరవంలో కూడా పత్రిక ప్రకటించకపోడానికి కారణం యేమిటీ?

కొంచెం జాగ్రత్తగా యోచిస్తే పుదూరుద్రావిడులు అరవ లనడం చాలా సాహసం అని తెలుస్తుంది.

నిజానికి వస్తే, తెనుగుదేశంలో వున్న కోసలనాటి బ్రాహ్మలు అసలు తెనుగువారు కారు. కోసలదేశంనుంచి వచ్చినవారు. వెల్నాటివారు కూడా విదర్భదేశంనుంచి వచ్చిన మహారాష్ట్రులు కాని అసలు తెనుగుబ్రాహ్మలు కారు. వెల్నాటిశాఖలో నుంచే విడిపోయిన ఆరువేలనియోగిశాఖకు చెందిన శ్రీనివాసశిరోమణిగారు కూడా శుద్ధాంధ్రులు కారు.

పుదూరువారు, తాము ఆంధ్రులమే అని చెప్పుకుంటూ వున్నప్పుడూ, అసలు వారిని ఆంధ్రులుగానే పరిగణిస్తూ వున్నప్పుడూ, పుదూరుద్రావిడుల శక్తియుక్తులన్నీ ఆంధ్రభాషా వాఙ్మయాలకే వినియోగపడుతూ వున్నప్పుడూ వారు అరవ లనీ, ఆంధ్రులు కారనీ కేటాయింపు చెయ్యడం చాలా అనుచితమైన పని.

దీనివల్ల సిగపడిపోయిన పుదూరుద్రావిడుల ఆంధ్రత్వాని కేమీ చలనం లేదు; గాని ఆంధ్రేయులకులలో కొందరి నిపతిసదనిష్ఠలే వెల్లడిలోకి వస్తాయి. అంతే.

౫ వ ఆంధ్రనాటకకళాపరిషత్సమావేశం

దీన్ని బెజవాడ వారు పిలిచారు. మదరాసువారు నిర్వహించారు.

తెనుగుదేశంలో ప్రథమం చెప్పుకోతగ్గ ఉరగా సంవత్సరానికి జరిగిన సమావేశం యిప్పటిమట్టుకు ఒక పోక్కటే కనపడుతోంది.

కాని యేమి లాభమూ!

పరిషత్తు అయిదేళ్లనుంచి పని చేస్తోంది. పత్రికాప్రకటనకూడా ప్రారంభించింది; కాని నటులను దిద్దలేకపోయింది. రంగస్థలం రేనా చెయ్యలేకపోయింది. రంగస్థలాలను సంస్కరించలేకపోయింది. ప్రజకు నూత్నరుచి మప్పలేకపోయింది. టాకీలవిషయం అసలు తలపెట్టనే లేకపోయింది.

నాటకరచనకు మాత్రం కొంతలకు ప్రోత్సాహం కలిగించింది; గాని ఆసందర్భంలో పరిషత్తు తొక్కిన మార్గం దుర్మార్గం అయిపోతుంది. తప్పదు.

ప్రకృతం.

ఈ సమావేశాన్ని ప్రారంభించినవారివల్ల గాని, ఆహ్వానసంఘాధ్యక్షులవల్ల గాని, అధ్యక్షులవల్ల గాని పరిషత్తుకేమీ విశిష్టత యేర్పడలేదు. ప్రతినిధుల సంగతి కూడా అలాగే వుంది. ఇక ప్రదర్శించిన నాటకాలా? అవి యేనాడో మూలపడిపోయినవి. మళ్లీ పైకి తియ్యరానివి. వాటిలో రసం లేదు. కళ లేదు.

నటులు ఏది ప్రదర్శిస్తామంటే దానికే అవకాశం కలిగించడం పరిషత్తుకు గౌరవం కలిగించదు.

పైగా ఈ ఆంధ్రనాటకకళాపరిషత్తు హిందీనాటకాలను ప్రదర్శించడం నిజంగా గర్హించతగింది. ఆనటులు అంత గొప్పవారా? హిందీనాటకాలను ప్రదర్శించడంవల్లనే వారు గొప్పవారైనారా? వారు ప్రదర్శించిన నాటకం అనువాదం కాని స్వతంత్రం కాదే? అది తెనుగులో కూడా వుంది కదా, తెనుగు అనువాదాన్నే ఆనటులు—కాదు పరిషత్తు ప్రదర్శనం చేయించకూడదూ?

ఆంధ్రనాటకకళాపరిషత్తు హిందీప్రచారానికి వినియోగపడడం ఆత్మహత్య. అధ్యక్షుల వుపన్యాసాన్ని బట్టి ఈ హిందీప్రదర్శనాలను వారే ప్రోత్సాహకులుగా కనపడుతున్నారు. వారు తమ కాంగ్రెస్సుభక్తిని ఆంధ్రనాటకకళాపరిషత్తులోకి కూడా దిగుమతి చెయ్యడం నిస్సారా పరిషత్తుకూ కూడా అప్రశస్తమైన పని.

నిరుడే ప్రదర్శనాల సందర్భంలో పరిషత్తు చాలా నిందపాలయింది. ఈసంవత్సరం మేనా నటులను తయారు చేసి వొక మంచి నాటకాన్ని ప్రదర్శిస్తుందని ఆశించాము: కాని అది అలా జరపకపోడమే కాకుండా మునుపటి గానాలకు కూడా యీ సంవత్సరం బహిష్కారం చేసింది. నాట్యం మాట తలపెట్టనే లేదు. ఆకన్యాశుల్కాన్నయినా విడుదలైనంతవరకూ పూర్తిగా సక్రమంగా ప్రదర్శింపచేస్తే బాగుండేది; కాని దాన్ని వొక నాటకానికి సత్రకాయగా చేసింది. కొకమున్నూ దొంతరకు కట్టింది.

నాలుగో సమావేశం ప్రారంభించకముందే నా వుంది. ఈసంవత్సరం అలాగా లేదు. పెద్దనటులు తెన్నుగూ యీ సంవత్సరం కనపడలేదు.

కార్యదర్శి నీలంరాజు వెంకటశేషయ్యగారి పరిశ్రమ మే మెరుగుదుము. ఈసంవత్సరం వారు పడిన యిబ్బందులున్నూ మే మెరుగుదుము; కాని వారు కొంచెం పెద్దయెత్తులు వెయ్యాలి. సాగకపోతే పరిషత్తునే నిలిపి వెయ్యవచ్చు; గాని యిలా నడపడంవల్ల కష్టమూ, నష్టమూనే గాని సుఖమూ లాభమూ కలగవు.

పరిషత్తు ఇంతకంటే చక్కగా జరిగేదాని కవకాశాలు లేవని మేము నిరుత్సాహపడము. పూనుకుంటే యింతకంటే యెన్నో రెట్లు బాగుచెయ్యవచ్చు. అయితే మొగమాటాలూ, దాక్షిణ్యాలూ మట్టుకు దూరంగా వుంచాలి. గుణమే ప్రధానంగా యెంచుకోవాలి.

పరిషత్తు ఉత్కృష్టనాటకాల కవకాశం యిచ్చినంతకాలమూ దేశీయులు కళనే ప్రధానంగా చూడరు. పరిషత్తుకు ప్రామేదా కూడా యేర్పడదు.

ఆంధ్రసాహిత్య పరిషత్తులాగే యీ ఆంధ్రనాటక కళాపరిషత్తు కూడా అపమార్గంలోనే వుండడం చాలా విచారకరంగా వుంది.

నాల్గవ నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ

హైదరాబాదు సంస్థానం హిందూదేశంలో వున్న స్వదేశసంస్థానాలన్నిటిలోనూ పెద్దదీ, మొదటితరగతిలో దీనీ. దాని వైశాల్యం యెనభైరెండువేల చదరపు మైళ్లలో తెనుగు దేశం సగానికి పైగా వుంది. దాని జనసంఖ్య వొక కోటీ నలభైలక్షలలో మననాయు డెబ్భయిలక్షలకు మించివున్నారు. ఆరాజ్యంలోని తెనుగుభాగానికి "తెలంగానా" అని వ్యవహారం.

నిజాము ప్రభుత్వానికి ప్రతి సంవత్సరమూ వసూలవుతూ వున్న మాల్గుజారీలో చాలా భాగం తెనుగువారే చెల్లిస్తున్నారు. రాష్ట్రం అంతటా వున్న తరీభూములలో నూటికి ౭౫ వంతులు తెలంగానాలోనే వున్నాయి. ఎక్కువ ఆదాయం ఇచ్చే గొప్పగొప్ప అడవులన్నీ తెలంగానాలోనే వున్నాయి. ఆరాష్ట్రంలో వున్న పెద్దపెద్ద తటాకాలూ, నుఖ్యదాయి అయిన గుళ్లూ చాలామట్టుకు తెలంగానాలోనే వున్నాయి. కాకతీయ సామ్రాజ్య వైభవాన్ని [illegible] అయిన వరంగల్లు [illegible] పట్టణాలూ, [illegible] ధాని గోలకొండకోటలూ, [illegible] శిల్పానికి గల రామప్పదేవాలయమూ, వెయ్యిస్తంభాల మంటపమూ — ఇంకా [illegible] వున్నో తెలంగానాలోనే వున్నాయి.

ఆరాష్ట్రపు రాజధానిగా వున్న హైదరాబాదు కూడా తెలంగానాలోనే వుంది.

ఒకప్పుడు ఆఆంధ్రభూభాగం పరిభయంకరంగానూ, భూలోకస్వర్గంగానూ, ఆంధ్రుల [illegible] ప్రతాపాలకు ప్రదర్శనశాలగానూ వుండింది.

ఇప్పుడు ఆరాష్ట్రంలో వున్న డెబ్భయిలక్షల ఆంధ్రులూ కాకతీయసామ్రాజ్యనిర్మాతలైన ప్రభువుల, పండితుల, కవుల, వీరుల, శూరుల, యోధుల, వణిక్ప్రముఖుల సంతతివారు.

ఇంతమాత్రమేనా!

వారంతా మన మాంసంలో మాంసం, మన రక్తంలో రక్తం, మన జీవంలో జీవం.

కాని వారికీ మనకూ ప్రభుత్వాలు వేరయినాయి. వారికీ మనకూ వ్యవహారసంబంధాలు లేకుండాపోయాయి. కాని అవి సమగ్రాంధ్ర జాతీయతకు భంగకరాలు కాలేవు.

లౌకికాలయిన హద్దు లెన్ని యెప్పుడినా చిరసంచిత మైన విజ్ఞానం—ప్రకృతి కనుగుణమైన నాగరికత—ధారావాహికమైన సంప్రదాయం—వీటని భిన్నం చెయ్యలేవు.

మహాఘనత వహించిన నిజాముప్రభువు అద్భుతప్రతిభాశాలి. హిందూదేశం అంతా ఆయన మాట అంటుంది. నాటి మైసూరు—తోటి బడోదా సంస్థానాలు లక్ష్మీవిహారస్థానాలుగా తయారయిపోయి వుండడం కనిపెట్టారు. "అన్నిటిలోనూ పెద్దసంస్థానం, మనది వెనకబడిపోవడమా" అని అభిమానం తెచ్చుకున్నారు. ఇప్పుడు మాత్రం హైదరాబాదురాజ్యం క్షణక్షణమూ నూత్నవికాసం పొందుతోంది. ఒక్క పదేళ్లలో మైసూరు, బడోదా రాజ్యాలు హైదరాబాదు ఎదుట మినుకూమినుకూ మంటూ వుంటాయి.

ఆరాష్ట్రపు నాల్గవ ఆంధ్రమహాసభ మొన్ననే—అంటే డిసెంబరు చివరరోజులలో సిరిసిల్ల అనే గ్రామంలో జరిగింది. ఆరాష్ట్రంలో వున్న ఆంధ్రప్రముఖు లంతా అక్కడ అవతరించారు. ఆంధ్రత్వం కోసమూ, వునరున్నతికోసమూ ఆవేదనతోటీ, ఆవేశముతోటీ పొంగిపోతూవున్న మాన్యులు శ్రీమాడపాటి హనుమంతరావుపంతులుగారు అధ్యక్షత వహించారు. అధ్యక్షోపన్యాసం, పంతులుగారి [illegible] తీర్మానాలు చేయ్యబడ్డాయి.

[illegible] అక్కడ సమా[illegible]

పరిశీలించి చూస్తే [illegible] తీర్మానాలు [illegible] చాలా [illegible]

"[illegible] యెక్కడ వుం"దనీ, "[illegible] కోశాలు మన [illegible]" యనీ [illegible] అహమిక [illegible]. కాని [illegible] ఆంధ్రులు [illegible] దానికి [illegible] భాష కోసం, [illegible] సర్వశ్రమలకోసం, వాణిజ్యంకోసం—ఈకాలంలో [illegible] సకల [illegible] తే, [illegible]

[illegible]

[illegible] మా ప్రశంసలు [illegible]

మళ్లీ శ్రీనివాసఅయ్యంగారా?

శ్రీమాన్. ఎస్. శ్రీనివాసఅయ్యంగారు, ఒకప్పుడు, గట్టి మని కాంగ్రెస్సులో ప్రవేశించారు. [illegible] తొక్కి, [illegible] లో, [illegible] లోనే వుట్టి [illegible] కాంగ్రెస్సు సింహాసనం ఆక్రమించారు.

అప్పుడు, అక్కడ—[illegible] లోనూ, ఇక్కడ, మద్రాసు రాజకీయాలలోనూ గొప్ప తుపాను చెలరేగింది.

తీరా, [illegible]—అయ్యంగారే!

సరికాయిటి [illegible], అయ్యంగారు, హైకోర్టు [illegible] సుఖాసీనులై వున్నారు.

[illegible] వారి స్థితి అలాగే వుండింది.

కాని, యిప్పుడు వారు మళ్లీ కాంగ్రెస్సులో ప్రవేశిస్తున్నారు.

వారు కోరి సొంతంగా ప్రవేశించే టట్టయితే మేము అర్థం చేసుకోగలము; కాని రాజాజీ వగైరాలు, వారిని, [illegible]మాలి మళ్లీ కాంగ్రెస్సులో ప్రవేశపెడుతున్నారు.

ఎందుకూ—?

మా ప్రశ్న కొందరి కిప్పుడు వికటంగానే కనపడవచ్చు; కొందరికి కనపడదు. కాంగ్రెస్సులో, శ్రీనివాసఅయ్యంగారి పునఃప్రవేశంతో మన ఆంధ్రులకు తల దిమ్మెక్కె దెబ్బ తగులుతుంది,

చూస్తూ వుండండి.

కోలవెన్ను రామకోటీశ్వరరావు పంతులుగారు

తాము, ప్రజామిత్రపత్రికలో ప్రకటించిన వ్యాసాన్ని పుస్తకరించుకుని మేము (త్రివేణి సంచికలో) చేసిన వ్యాఖ్యానం చూసి శ్రీ రామకోటీశ్వరరావు పంతులుగారు చాలా ఖేదపడినట్లు తెలిసింది.

మన ఆంధ్రులలో అసహాయశూరులు లెక్క లేనంత వున్నా రంటే వారు రామకోటీశ్వరరావు పంతులుగారొక్కరే. త్రివేణిపత్రికను సంపాదించడంలో వారు చూపిస్తూవున్న పాండిత్యమూ, అనుభవిస్తూవున్న కష్టాలూ గూడా అసాధారణాలుగానే వున్నాయి.

ఆంధ్రవికాసమే ప్రధానంగా గల ప్రబుద్ధాంధ్రకు పంతులుగారి కంటే పూజ్యులు మరొకరు లేరు.

త్రివేణినిధిని సమకూర్చడానికి చెయ్యబడుతూవున్న ప్రయత్నాలలో, వెనకటి విన్నపంలో వున్న సంతకాలే యిప్పటి విన్నపంలో వున్న వని భ్రమించి మేము ఆవ్యాఖ్యానంలో అలా రాయడం తటస్థించింది.

మా ఆరోపణ భ్రమప్రమాదజనితం కాని ప్రయత్నపూర్వకం గాదు.

శ్రీ రామకోటీశ్వరరావు పంతులుగారికి మాపొరపాటు విన్నవించుకుంటూ క్షమించవలసిం దని కోరుతున్నాము.

హిందీవల్ల తెనుక్కి జరుగుతూవున్న అపకారం

డిసెంబరు నెల [illegible] తేదీను మద్రాసు గోఖలేహాలులో జరిగిన దక్షిణ భారత హిందీ ప్రచార సభవారి పంచమవార్షిక పట్టప్రదానమహోత్సవసభకు అధ్యక్షులుగా మన నాగేశ్వరరావు పంతులుగారు "ఇంగ్లీషు విద్యాభ్యాసమునందు ఈ దేశములో అభ్యసించువారు విద్యార్థి వేతనముల నిచ్చి ప్రోత్సాహింపవలసిన అవసరము [illegible] కలిగియుండదు. హిందీవిద్యాభ్యాసమున కట్టి ప్రోత్సాహము అవసరము లేదు మరి [illegible] దల కొలది స్త్రీపురుషులు విద్యనభ్యసించుచున్నారు" అని నెలవిచ్చారు. అంటే హిందీభాష అంటే దక్షిణదేశీయులకు అంత అభిమానం వుందని వారి భావం. అయితే, "విద్యార్థులు నేర్చుకోవలసినవి మూడుభాషలు గలవు. మొదటిది మాతృభాష. రెండవది హిందీ భాష. మూడవది ఆంగ్లభాష" అని సెలవిచ్చారే, పంతులుగారు! మొదటిదే అయిన తమ తెనుగుభాష అభ్యసించడానికి విద్యార్థివేతనా లిచ్చినా తెనుగుయువకులు ముందుకు రారనే సంగతి యేమైనా యోచించారా వారు?

* * * * * *

తరవాత పట్టభద్రులకు హితోపదేశం చేస్తూ హిందూస్తానీ లయిన పండితసుందరలాలు గారు "చదువుటకును వ్రాయుటకును దేవనాగరిలిపి అనేక యితరలిపులకంటె నెక్కువ యుపయోగకరము గానుండును. కొంచెము మన ప్రాంతీయభాషలు కొన్నిటికి గూడ యీలిపి యుపయోగపడవచ్చును" అని సెలవిచ్చారు. దేవనాగరిలిపికంటే ద్రావిడభాషాలిపు లెంత ఉపయోగకరములో, అందులో తెనుగు లిపి యెంత సుందరమైనదో—ముక్క మొగమూ యేమైనా తెలుసునా సుందరలాలుగారికి? అయితే: వారనాలోచితంగా యీబీజం యిక్కడ వెదజల్లడం లేదు. హిందీద్వారా వారిదివరకే ద్రావిడభాషలకు ఎసరుపెట్టివున్నారు. ఇప్పుడు దేవనాగరిలిపిద్వారా ద్రావిడభాషాలిపులకు కూడా ఎసరుపెడితే ద్రావిడభాషలింకా తొరగా చచ్చిపోతాయి కాదూ?

సుందరలాలుగారు దంచేతో యీ విషయం కొంచెం తెగమరుగుగా చెప్పారు. కాని స్వామి సత్యదేవుగారు చాలా స్పష్టంగానే చెప్పారు. డిసెంబరు [illegible] తేదీని తిరువళిక్కేణి కళ్యాణమంటపంలో జరిగిన దక్షిణభారతహిందీప్రచారకుల ఆవేశమహావేశంలో వారిలా చెప్పారు. "దక్షిణదేశీయులు అరవం, తెలుగు, మలయాళీ, కన్నడభాషలకు స్వస్తిచెప్పి హిందీ సామాన్యభాషగా స్వీకరించవలసి వున్నది" దక్షిణదేశంలో హిందీ బలముకు పోవలసినదే. రాజకీయ ఉద్దేశమిచ్చినా ప్రచారం వెయ్యవలసినదే. ఇదీ హిందూస్తానీల ఉద్యమం.

దక్షిణదేశీయులకు ఒకప్పుడు ఇంగ్లీషు వ్యామోహం ముదిరిపోయింది. అది యింకా వేళ్లు తన్నుతూనే వుండగా యిప్పుడు ఈ హిందీవ్యామోహం.

దక్షిణదేశంలో భాషాదాస్యం వడి యింకా తగ్గలేదు.

ఉన్న పుట్టినుపకి అంతా యిదీ. సంపాదకుడు

సారస్వతారిష్టము

ఇది యోచనాశక్తిని, జ్ఞాపకశక్తిని ఉజ్జీవింపజేయు రసాయనము. ఆయుష్షును ఓజస్సును హెచ్చించును. మెదటికి బలము చేయును. వేడి తగ్గించును. బుద్ధిమాంద్యములు తగ్గించి, స్వరమునకు మాధుర్యము, సరళత కలిగించును. మిగుల చదువుట, పాడుట, యోచించుట మున్నగు కారణములవలన క్షీణించిన జ్ఞాపకశక్తిని వెంటనే రేకెత్తించును. వాక్శుద్ధి, ధైర్యము కలిగించును. రెండుమాసములు సేవించినచో మెదటికి సంబంధించిన జబ్బులను పోనాడి, ఒకసంవత్సరము సేవించినచో సర్వసిద్ధులు నొడగూర్చును.

వెల 1—8—0

గంధర్వఫార్మసీ, రాజమండ్రీ

సరస్వతీగ్రంథమండలి

కంభంవారి సత్రమువీధి *** రాజమహేంద్రవరము

నవలలు నవరసభరితములగు నవలలు—ముచ్చటగా [illegible]లతో—మద్దు[illegible]లకు క్యాలికో యిండుతో [illegible] చక్కని నవల నడుమ నడుమ చిన్నచిన్న అను [illegible] గ్రంథములు వెలువడుచుండును చందాదారులకు ప్రవేశరుసుము [illegible] చందాదారులు ఒకేసారి రు 7 8 0 న [illegible] [illegible] ఆ పుస్తకములు [illegible] పంపుదుము.

ఇంతవరకు [illegible] గ్రంథములు

11 ప్రేమసుందరి	1 8 0	25 [illegible]	1 8 0	39 [illegible]	1 8 0
12 చోరశిఖామణి	1 8 0	26 జాగిలము	1 8 0	40 [illegible] (1వ భాగము)	1 8 0
13 లక్ష్మీప్రసాదము	1 8 0	27 మొగలాయిదర్బారు 2 భా॥	1 8 0	41 [illegible] (2వ భాగము)	1 8 0
14 హత్యారహస్యము	1 8 0	28 [illegible]	1 8 0	42 [illegible]	1 8 0
15 ఫాస్టు (1వ భాగము)	1 8 0	29 [illegible]	1 8 0	43 [illegible] (1వ భాగము)	1 8 0
16 ఫాస్టు (2వ భాగము)	1 8 0	30 [illegible]	1 8 0	44 [illegible] (2వ భాగము)	1 8 0
17 కుముద్వతి	1 8 0	31 మొగలాయిదర్బారు 3 భా॥	1 8 0	45 [illegible]	1 8 0
18 చిన్నకోడలు	1 8 0	32 [illegible]	1 8 0	46 [illegible]	1 8 0
19 రహస్యభేదనము	1 8 0	33 మొగలాయిదర్బారు 4 భా॥	1 8 0	47 [illegible]	1 8 0
20 సింహగడము	1 8 0	34 కోహినూరు	1 8 0	48 [illegible] (1వ భాగము)	1 8 0
21 మణిహారము	1 8 0	35 [illegible]	1 8 0	49 [illegible] (2వ భాగము)	1 8 0
22 మొగలాయిదర్బారు 1 భా॥	1 8 0	36 [illegible]	1 8 0	50 దాక్షిణ్య	1 8 0
23 ఘటనాచక్రము	1 8 0	37 [illegible] (1వ భాగము)	1 8 0		
24 రాజసుందరి	1 8 0	38 [illegible] (2వ భాగము)	1 8 0		

[illegible]

1 మృత్యు[illegible]	0 12 0	9 [illegible]	1 0 0	17 [illegible]	1 0 0
2 అభాగిని	0 12 0	10 [illegible]	1 0 0	18 [illegible]	1 0 0
3 ఛద్మవేషి	0 12 0	11 [illegible]	1 0 0	19 [illegible]	1 0 0
4 విమలుని [illegible]	1 0 0	12 [illegible]	1 0 0	20 [illegible]	1 0 0
5 కాంచనమాల	1 0 0	13 [illegible]	1 0 0	21 [illegible]	1 0 0
6 సీమంతిని	1 0 0	14 [illegible]వల్లి (చిన్నక[illegible])	1 0 0	22 [illegible] (1వ భాగము)	0 12 0
7 సుశీల	1 0 0	15 [illegible]	1 0 0	23 [illegible]	0 12 0
8 శశిరేఖ	1 0 0	16 [illegible]	1 0 0	24 [illegible]	0 12 0

నాటకములు

1 మార్కండేయ	0 12 0	5 [illegible]	1 0 0	9 [illegible]	1 0 0
2 అహల్యాశాపవిమోచనము	0 12 0	6 నూర్జహాను	1 0 0	10 [illegible]విజయం	1 0 0
3 మీవారుపతనము	1 0 0	7 [illegible]దాసు	1 0 0	11 భక్తతుచేల	1 0 0
4 వరమాల	1 0 0	8 చంద్రగుప్త	1 0 0		

☞ ఈ గ్రంథములు రాజమండ్రీలో కలాభివర్ధనీ పరిషత్తులోను దొరకును.

సరస్వతీ పాకెట్ డిక్షనరీ యొక్క ఒక నమూనా పుట :—

LIONESS 425 LITTER

Lioness-*n* ఆడుసింహము
Lip-*n* పెదవి
Liquifiable-*adj* కరిగినట్టి ద్రవరూపము చెందెడు
Liquify-*v t & v i* కరగించు లేక ద్రవముగా
Liquid-*n* ద్రవపదార్థము *adj* ద్రవరూపమైన ప్రవహించునట్టి
Liquidate-*v t* (ఋణము లు) తీర్మానము చేయు, పరిష్కరించు ఆస్తి అప్పులను తేల్చుకొని పరిష్కరింపు *n* Liquidator
Liquidation *n.* ఋణముల పరిష్కారము
Liquor-*n* ద్రవము కల్లు లేక సారాయి
Lisp-*v i* వచ్చియు రాని మాటలాడు, *n.* అవ్యక్తపు మాటలు
List-*n.* జాబితా, బట్టయొక్క అంచు *pl.* యుద్ధప్రదర్శనము జరుగు ఆవరణము *v t. & v i.* ఆకట్టుకుట్టు పనిలో చేర్చుకొను, కాంక్షించు, విను
Listen-*v. i. & v t.* విను, ఆలకించు, శ్రద్ధాళువగు, లక్ష్యపెట్టు
Listless-*adj.* జాగ్రత్తలేని ఉపేక్షించెడు
Literal-*adj.* ప్రతిపదమునకు సరిగానున్న, అలంకారయుక్తముగా *adv.* Literally [సం. మైన
Literary-*adj* సారస్వత
Literate-*n* సారస్వత విజ్ఞానము కలవాడు, పండితుడు *adj.* పాండిత్యముగల
Literature-*n* సారస్వతము, సాహిత్యము
Lithe / Lithesome } *adj* మెత్తని వంగెడు
Lithography-*n* రాతిపై నున్న వ్రాతలు అచ్చువేసెడు విధము *adj.* Lithographic-cal
Litigant-*n* దావాలోని కక్షిదారుడు *adj.* వివాదపడెడు
Litigate-*v t & v i* వ్యాజ్యమాడు, వివాదపడు
Litigation-*n* న్యాయస్థానపరముగా జరుగు వివాదము
Litter-*n.* డోలి, మోసికొని పోవు పడక, పందియొక్క ఒక యీత పిల్లలు, కల్మషము, చెత్త, *v t.* (పంది) ఈను చెత్తతో నింపు

సరస్వతీ ఇంగ్లీషు-తెలుగు పాకెట్ డిక్షనరీ
Saraswathi English-Telugu
POCKET DICTIONARY.
సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

క్రౌను 1|16 సైజు—665 పేజీలు
సుమారు 17000
ఇంగ్లీషు పదములకు సులభముగా
తెలుగు అర్థములు—బాలబాలిక
లకు మిక్కిలి యుపయోగకరము.
చక్కని క్యాలికోబైండు.
వెల ప్రతి 1 కి రు **1-8-0**



అచ్చులో నున్నది !

సరస్వతీ పవర్ ప్రెస్‌వారి ప్రచురణము, రాజమండ్రి.

మంచి గ్లేజుకాగితము ! సొగసైన క్యాలికో బైండు !! పుస్తకములో వస్తుగుణప్రబోధముగల పేజీలు 1000 పైగా నుండును. వెల ప్రతి 1 కి **5-0-0**

ఇది సమస్తద్రవ్యగుణములను అసందిగ్ధముగ తెలియజేయు అపూర్వగ్రంథరాజము. ఆంధ్రవైద్యలోకమునకు, వైద్యేతరులకును మిక్కిలి యుపయోగకరమగునటుల బ్రహ్మశ్రీ ఆయుర్వేదభూషణ భిషగ్వర పండిత వేటూరి వాసుదేవ శాస్త్రి, ఏ. యం. ఏ. సి. గారిచే వ్రాయబడినది. ఇందు సందిగ్ధద్రవ్యములన్నియు నిర్ధారణచేయబడి ప్రచురింపబడినవి. నూతనపరిశోధితద్రవ్యములు చేర్చబడినవి. వస్తువునందలి రసవీర్యవిపాకప్రభావములను గుణములను విడదీసి వస్తుప్రాధాన్యము నిరూపింపబడినది.

కుంకుమపూవు :— కాశ్మీరజ - కుంకుమ — Corcus-Salivus Eng. Saffron.

స్వరూపము ఇది కాశ్మీర దేశమునందును, హీరాదేశమునందును పుట్టు సుగంధద్రవ్యము. దీని కేసరము లెఱ్ఱగను, కొంచెము తెల్లగను యుండును. రంగు వేయబడిన కృత్రిమ కుంకుమపువ్వు బజారులో గలదు. కుంకుమపువ్వు చేతిలో నలిపిన రంగంటుకొనక యుండినచో సరి, అసలైనదని తెలియవలెను. నీటిలో వేసిన నీరు యెఱ్ఱబడక యుండిన నది శ్రేష్ఠమైనది. అసలైన కుంకుమపూవు కొంచెము చమురుగలిగి యుండును.

గుణములు ఇది కారము, చేదు, రుచులు గలది. వేడిచేయు స్వభావము గలది. విపాకమున కారపు రుచిగ మారును. లఘుగుణము. వాతకఫములు హరించును. దగ్గులు కట్టును. విషదోషములు శమించును. కంఠరోగములు, తలనొప్పులు పోవును. వీర్యవృద్ధియు ధాతుపుష్టియును గలిగించును. ముక్కు, చెవి, కన్ను, నోరు, శిరస్సు మొదలగు నూర్ధ్వజత్రుగత రోగములను శమింప జేయును.

ప్రయోగము అశ్మరీ-కృఛ్రములకు :— కుంకుమపూవు ద్రాక్ష రసముతో కలిపి త్రాగిన సర్వ కృఛ్రములు, అశ్మరులు శమించును. (చి. 26 అ. చరకము.)

మూత్రరోధజ-ఉదావర్తమునకు:—కుంకుమపూవు కషాయమును లోనికి త్రాగిన ఉదావర్తము తగ్గును.

మూత్రాఘాతమునకు :—కుంకుమపూవు మెత్తగా నూరి నీటిలో కలిపి దానిలో తేనెవేసి రాత్రి నిలవయుంచి ప్రాతఃకాలమున త్రాగిన మూత్ర కృఛ్రములు తప్పక శమించును. (59 అ. సుశ్రుతము)

శిరోరోగములకు :—కుంకుమపూవును పంచదారయున్ను గలిపి ఆవునేతితో వేచి నస్యము చేయించి యుపయోగించిన కనుబొమలమధ్యను, కణతలయందును, నేత్రములయందును, చెవులయందును, సూర్యావర్తకమను శూలలయు నశించును. (చక్రదత్త)

బొల్లికి .—రేలవేరు నీటిలో నఱగదీసి ఆగంధములో కుంకుమపూవు కలిపి బొల్లికి రాసిన బొల్లులు తగ్గును. ముఖముపై మొటిమలుకూడ తగ్గును.

ప్రసవస్త్రీ మైలరక్తశోధనకు :—రెండు చిన్నముల కుంకుమపూవును 6 మిరియములును కలిపి నీళ్లతో నూరి ప్రసవస్త్రీ కిచ్చిన గర్భశోధన మొనరించి మైలరక్తమును వెడలించును. జ్వరమును కూడ రాకుండ కాపాడును.

నేత్రరోగములకు :— ఇంకుబగింజ గంధములో కుంకుమపూవు కలిపి కంటిచుట్టును పట్టువేసిన కంటివ్యాధులు తగ్గును. మరియు నిమ్మపండ్ల రసములో కరక్కాయ అరగదీసి దానిలో కుంకుమపూవు కలిపి కంటిచుట్టు పట్టువేసిన నేత్రరోగములు తగ్గును.

శాస్త్రీయౌషధములు

వాసావలేహ్యము

ఉబ్బసముతో బాధపడువారికి ఇది చాల ఉపయోగకారి. [illegible] బంధమును విప్పుటలో దీనికి చాల పేరున్నది. [illegible] పరిచి, ఘనీభవించిన శ్లేష్మమును [illegible], [illegible] ఉబ్బ సవ్యాధని [illegible] చేయును. [illegible] క్షయ, దగ్గులు, క్షయ [illegible] గూడ [illegible]. సామాన్యంగా మలబద్ధముతో బాధపడువారి [illegible] ఇది అత్యంతయోగకరము. సౌను 1కి 3-0-0

మహాఖండార్ద్రకలేహ్యము

మహారోగములు సుకుమారులు వాడదగిన ఔషధము. వైద్యముఖులని కలిగిన సకలబాధలను [illegible] సమూలముగను శీఘ్రముగను దూరము చేయును. ఇది అమితము పచనము చేసి, రుచి పుట్టించి ఆకలి కల్గజేయు [illegible]. శరీరపుష్టి, వీర్యవృద్ధి కలిగించును. ఆమ్లపిత్తము, శూల, [illegible], శ్వాసకాసలు, కామిల, [illegible], గుల్మము, కంఠరోగము లు వీనిని [illegible]. [illegible] పోగొట్టుటలో దీనికి ప్రత్యేకశక్తి కలదు. సౌను 3-0-0

మహాభృంగరాజతైలము

[illegible] కలను [illegible]. [illegible]. చెవిపోట్లు [illegible] తగ్గించును. శిరోవ్యాధులను [illegible]. వెంట్రుకలు [illegible], [illegible], [illegible]. [illegible] పెంచును. [illegible] తైలతో [illegible] శాశ్వత [illegible]. [illegible]

8 [illegible] సీసా 2-0-0

భృంగామలకతైలము

[illegible] వేడిగానుండుట, తలనొప్పి, కండ్లమంట, శిరోజములు తెల్లబడుట, [illegible] మున్నగు [illegible]లను అవశ్యముగా తగ్గించును. కండ్లకు చలువ చేయును. చుండు పుట్టనీయదు. [illegible] తగ్గించి సుఖనిద్ర కలిగించును. వెంట్రుకలను [illegible]లవలె నల్లబరచును. మరియు [illegible], ఉన్మాదరోగములు, అపస్మారములు తగ్గించును. 4 [illegible] 0-10-0 సౌను 2-0-0.

గంధర్వదంతచూర్ణము

ఇది [illegible] బాలురకును [illegible]. ఆయుర్వేదయోగము. దంతవ్యాధులను, ముఖవ్యాధులను పోగొట్టును. నోటి [illegible], [illegible], [illegible], [illegible] రక్తము [illegible] తగ్గించును. [illegible] లాడు [illegible]. డబ్బి 0-4-0

గంధర్వకస్తూరిమాత్రలు

[illegible] జలుబు, [illegible], [illegible], [illegible], విరేచనములు, ఆకలి లేకపోవుట. [illegible] లేకుండుట, [illegible] ఉండుట, కడుపు [illegible], కడుపునొప్పి, [illegible], [illegible], అయాసము [illegible] శీఘ్రముగా తగ్గించును. [illegible] మిక్కిలి [illegible] చేయును. సీసా 0-8-0

ద్రాక్షారిష్టము

దగ్గు, [illegible], క్షయ, మున్నగు [illegible] వ్యాధులకు మంచిది. [illegible] పిత్తము [illegible], [illegible]. [illegible] వ్యాధి [illegible] శుభ్రపరచుటలో దీనికి ప్రత్యేకశక్తి యున్నది. [illegible], [illegible] గూడ దీనిని ఎప్పుడును [illegible] చాల [illegible] చేయును. [illegible]. సౌను 1-8-0

ధాతురంజని

[illegible] శీఘ్రస్ఖలనము [illegible] చేయుట [illegible] చేయ [illegible]. దీనిని సేవించినచో పురుషుల [illegible] స్త్రీలకు [illegible]. [illegible] స్త్రీ [illegible] చేయు [illegible] మహౌషధము. వీర్యస్తంభనము కోరు పురుషులు [illegible] సేవింపవలెను. ఒక్క [illegible] లో చెప్పినంత పని చేయును. 16 మాత్రలు 1-0-0

వైక్రాంతభస్మము

[illegible] వ్యాధులలో చాల పని చేయును. శ్లేష్మ [illegible], మూత్ర [illegible] తగ్గించును. వీర్యవృద్ధి, తేజస్సు కలిగించును. అనుపాన భేదములతో అనేక గుణములు కలిగించును. తులము 2-0-0

అయస్కాంతభస్మము

ఉబ్బు (నంజు) పాండువు, క్షయ, శ్వాసకాసలు, [illegible] తగ్గించును. రక్తశుద్ధి చేయుటలో చాల శక్తి కలది. [illegible] కాంతి, వర్చస్సు, [illegible] కలిగించును. తులము 3-0-0

రోగవివరాలు తెలుపువారికి ఔషధములు నిర్ణయించి పంపెదము.

గంధర్వఫార్మసీ — ఇన్నిస్‌పేట, రాజమండ్రి

రాజమహేంద్రవరము: శ్రీ అడ్డేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారి సరస్వతీ పవర్ ప్రెస్సునందు ముద్రితమై
శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే ప్రకటింపబడినది. [illegible]